ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

రేఖా ఎంపోరియం
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరముగ్యారంటీ * ఫోన్ 22247 - గ్రామ్స్ TEX MOTOR
నకిలీలనుండు మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ 4-3-129 హిమాయత్‌నగర్ సికింద్రాబాద్ 3

సంపుటి 11 : సంచిక 150 * సికిందరాబాద్ 3—3—1971 బుధవారం * 6 పేజీలు : 13 పైసలు

అలీగఢ్ సంఘర్షణలు, పోలీసుల కాల్పులలో ఎనిమిది మంది మృతి

45 మందికి గాయాలు: కర్ఫ్యూ విధింపు: పోలింగ్ వాయిదా

లక్నో, మార్చి 2 (యు ఎన్ ఐ)

రెండు వర్షాలమధ్య తీవ్ర సంఘర్షణలు చెలరేగి పోలీసు కాల్పులకు దారితీయడంతో ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ పట్టణంలో నేడు నిరవధికంగా కర్ఫ్యూ అమలుపరుస్తూ ఉత్తర్వు చేసారు

ఆ సంఘటనలలో మొత్తం ఎనిమిది మంది మరణించారనీ 45 మంది గాయపడ్డారనీ అధికార ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడి తెలిపారు.

ఆ ఎనిమిది మంది పోలీసు కాల్పులలో మరణించారా లేక సంఘర్షణలలో మరణించారా అనే విషయాన్ని గురించి ఆ ప్రతినిధి ఇతమిత్థంగా తెలపలేదు మరణించిన వారిలోనూ గాయపడిన వారిలోనూ కొంతమంది దేహాలపైన బుల్లెట్ తగిలిన గుర్తులు కనిపించాయని ఆ ప్రతినిధి వివరించారు

రెచ్చగొట్టే ఉపన్యాసాలు తలపడిన నిన్న అరెస్టయి నేడు వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలైన ఒక ఆర్. ఎస్. ఎస్ కార్యకర్త పోలీసులకు వ్యతిరేకంగా ప్రదర్శన జరపడంతో గొడవ పాకిస్థానమైనది పోలీసులపై ప్రదర్శకులు రాళ్లు రువ్వారనీ, అంతేకాక దహనకాండకు కూడా తలపడ్డారనీ దానితో పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చిందనీ అయన తెలిపారు.

పోలీసులు కాల్పులు జరిపిన అనంతరం ఆ గుంపుపట్టణంలోని ఇతర ప్రాంతాలకు పోయి దుకాణాలను తగులబెట్టడం ప్రారంభించారు.

ఆ సంఘటనలను పురస్కరించుకొని ఇక్కడి అధికారులు తెలిపారు

పోలింగ్ వాయిదా

కర్ఫ్యూ విధింపునకు దారి తీసిన సంఘర్షణలను దృష్టిలో పెట్టుకొని అలీగఢ్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాంతాలలో మారెప జరగవలసిన ఉన్న పోలింగును ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసినట్లు న్యూఢిల్లీలో ఎన్నికల ప్రధానాధికారి సేథ్ వర్మ ప్రకటించారు

కేంద్ర ఉపమంత్రి యూనుస్‌సలీమ్ పోటీచేస్తున్న ఆ నియోజకవర్గంలోని అలీగఢ్ పట్టణంలోని కోలార్ ప్రాంతంలోను నిన్న పోలింగ్ వాయిదాపడింది.

1967లో జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికై ఉన్న పాత్రికేయులు శ్రీ శివకుమార్ శాస్త్రితో సహా మొత్తం పదుగురు తాజాగా ఆ నియోజకవర్గంలో పోటీచేస్తున్నారు

మతకలహాలు కాని యూనుస్‌సలీం ప్రకటన

లక్నో:— అలీగఢ్ మర్షణలు మతకలహాలు కావని ఆ నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్న కేంద్ర ఉపమంత్రి శ్రీ యూనుస్‌సలీమ్ నేడు టెలిఫోన్‌లో పిటిఐ విలేకరితో చెప్పారు

అధికార కాంగ్రెస్ అభిమానుల దుకాణాలను ఆర్. ఎస్ ఎస్. కార్యకర్తలు లూటీ చేశారనీ, అధికార కాంగ్రెస్ ప్రచారకుల ఇళ్ళకు నిప్పు పెట్టారనీ కూడా అయన తెలిపారు.

ఎస్.ఎస్.పి. ఎద్దానికి చెందిన యువకు డొకరు బురకా స్త్రీ వేషంలో వోటు చెయ్యడానికి రాగా, ప్రత్యర్థివర్గం కార్యకర్తలు కనిపెట్టారనీ దానితో ఉద్రేకాల మధ్య గొడవ పాకిస్థానమై ఘర్షణలకు దారి తీసినదని బి జె డి అభ్యర్థి శ్రీ శివకుమార్ శాస్త్రి అలీగఢ్ నుండి టెలిఫోన్ లో చెప్పారు

ఢాకాలో కర్ఫ్యూ విధింపు

న్యూఢిల్లీ మార్చి 2 (యు ఎన్ ఐ)

పాక్ జాతీయ అసెంబ్లీ (పార్లమెంటు) సమావేశాలు నిరవధికంగా వాయిదా వేయడం సైనిక పాలనను మరింత కట్టుదిట్టం చేయడంపట్ల తూర్పు పాక్ ప్రజలు తీవ్ర నిరసన చెలరేగడంతో నేటి సాయంత్రంనుండి ఢాకాలో కర్ఫ్యూ విధించారు

పెద్దఎత్తున లూటీలూ గృహదహనాలు దౌర్జన్యకాండ చెలరేగడంతో. కర్ఫ్యూ విధించారని పాక్ రేడియో ప్రకటించినది

కొన్నిచోట్ల విద్యార్థులు నిరసన ప్రదర్శనలు జరిపి, పాక్ జాతీయ పతాకాలను తగులబెట్టి, "స్వతంత్ర బంగాల్" ఏర్పడాలని నినాదాలు చేసారు

నిన్న పదవీచ్యుతుడైన తూర్పుబంగాల్ గవర్నర్ వైస్‌ఎడ్మిరల్ ఎస్ ఎమ్. హాసన్ ఉపన్యసిస్తూ భారత దేశంలోని హైదరాబాద్ [illegible] లాండ్‌పోలో [illegible] పనిగా పని చేశారని తలిసింది.

సైనిక బలాల రప్పింపు

లక్నో, మార్చి 2 (యు ఎన్.ఐ)

[illegible] సైనిక బలాలు తరలిస్తున్నట్లు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ అధికారప్రతినిధి నేటి అర్ధరాత్రి తరువాత తెలిపారు

నేటి సంఘర్షణం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తైకొన్నామని మరి కొన్ని నిముషాలలో ఆ పట్టణంలోనికి సైనిక బలాలు చేరుకోగలవనీ అయన తెలిపారు

నాగపూర్ నియోజకవర్గ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మృతి

నాగపూర్ మార్చి 2 (పిటిఐ)

నాగపూర్ నియోజకవర్గం నుండి రిపబ్లికన్ పార్టీ (బోధగాదె గ్రూపు) అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ హందాస్ అవాలే నేటి రాత్రి గుండెపోటు వల్ల మరణించారు.

ఎన్నికల ప్రచార సభలో ఉండగా ఆయనకు గుండెనొప్పి వచ్చినది ఆసుపత్రికి తీసుకు వెళ్ళేసరికే ప్రాణాలు పోయినవి

ఈ నియోజకవర్గంలో పోలింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ వాయిదా వేసారు. ఎలక్షన్ కమిషన్ తిరిగి తేదీలు నిర్ణయించవలసి ఉంటుంది.

అర్ధాంతర ఎన్నికలు

మాదు నిలుపుకోనందుకు ఎన్నికల బహిష్కరణ

జైపూర్ [illegible] జిల్లాలోని గోతారా-ధాన్లాస్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ పరిధిలో 776 మంది వోటర్లు ఏ ఒకరుకూడా వోటు వేయలేదు

ఈ గ్రామానికి తాగు నీటి సౌకర్యం సమకూరునామని పట్టుపట్టేసిన అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన తరువాత ఆ గ్రామంలోని వోటర్లందరు ఎన్నికలను బహిష్కరించారు.

భిల్లుల పంతం

అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లోని మొత్తం పదిహేను వేల మంది భిల్లు జాతి గిరిజనులు నిన్న ఎన్నికలను సంపూర్ణంగా బహిష్కరించారు

ఈ ప్రాంతంలో మొత్తం అరవై వేల మంది భిల్లులు ఉన్నారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలో ఏ ఒక్క ప్రభుత్వము కూడా తమ అభివృద్ధికై ఎట్టి చర్యలు గైకొనలేదనుకుని నిరసనగా ఈవిధంగా ఎన్నికలను బహిష్కరించినట్లు ఈతెగ నాయకులు రాష్ట్రీ భాయ్ భిల్ వుదుపో తమ్‌బిల్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఈ కట్టడిని కాదని వోటు వేసిన వారిని కుల బహిష్కారం చేసామని



రోడ్లు నిర్మించనందుకు ప్రతీకారం

పాట్నా: [illegible] జిల్లాలోని [illegible] నియోజకవర్గంలోని [illegible] గ్రామంలో ఒకే ఒక వోటరు వోటు వేసారు. గ్రామంలోకి రావడానికి రోడ్డు నిర్మిస్తానని తొలిఎన్నికల నుండి గత ఇరవై ఏళ్ళుగా పతి అభ్యర్థి వాగ్దానం చేస్తూనా నాలుగు ఎన్నికలు గడచి ఐదవది వచ్చినా ఇంతవరకు ఈ గ్రామానికి రోడ్డు గిడ్డు లేదు ఇంతకు ముందు ఈ నియోజకవర్గం నుండి గెలిచిన కేంద్ర మంత్రి బలిరామ్ భగత్ ఈసారి కూడా ఆయనే పోటీ చేస్తున్నారు

రోడ్డుబట్టలేదనే కోపంతో గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు

నూటికి నూరు మంది వోటువేసిన పట్టణం

త్రిపూర్: త్రిపూర్ నియోజకవర్గంలోని సంబారి పట్టణంలోని మూడు పోలింగ్ స్టేషనలో నూటికి నూరుమంది వోటు వేశారు

సోమవారం పోలింగ్‌లో "బయటి అభ్యర్థులు"

సోమవారంనాడు పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో పోటీచేస్తున్న అభ్యర్థులలో కనీసం ఎనమండుగురు "బయటివారు" ఉన్నారు బయటివారు అంటే వారు పోటీచేస్తున్న నియోజక

(మిగతా 2వ పేజీలో)

హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లలో ప్రశాంతంగా పోలింగ్

నేడు మరి 73 నియోజక వర్గాలలో వోటింగ్

న్యూఢిల్లీ మార్చి 2 (పిటిఐ)

నేడు నాగాలాండ్ హిమాచల్ ప్రదేశ్‌లలో పోలింగ్ జరిగింది.

శాంతిగా రాష్ట్రప్రతిపత్తిని పొందిన హిమాచల్ ప్రదేశ్‌లో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ఉదయం నుండి బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు హిమాచల్ ప్రదేశ్‌లోని ఎనిమిది లోకసభ నియోజక వర్గాలలో రెండు సిమా రిజర్వుడ్ కేంద్రాలలో ఈ రోజు పోలింగ్ వాయిదా అయింది మిగతా రెండు నియోజకవర్గాలు మండి హమీర్‌పూర్‌లలో పోలింగ్ ఐదవతేదిన జరగుతుంది మండిలోని మంచు ప్రాంతాలలో మే 16న కాని పోలింగ్ జరుగదు

సిమా (రిజర్వుడ్) నియోజకవర్గంలోని ఎగువ మహనులోని కొన్ని ప్రాంతాలలో నాలుగు అడుగులు మందంగా మంచు కురిసినది అయినా అక్కడి ప్రజలు ఎంతో ఉత్సాహంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నాగాలాండ్‌లో నిన్న పోలింగ్ ప్రారంభమైంది ఈ రాష్ట్రంలో ఈ రోజు జరిగిన పోలింగ్‌లో కోహిమా మొకోక్‌చుంగ్ ట్యూన్‌సాంగ్ ప్రజలు పాల్గొన్నారు.

హిమాచల్ ప్రదేశ్ నాగాలాండ్‌లలో నేటి ఉదయం పోలింగ్ కొంత మందకొడిగా నడచింది సిమా నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ కేంద్రాలలో మొదటి మూడు గంటలవరకు ఓటరు అతిస్వల్పంగా వచ్చారు

నాగాలాండ్‌లో కొన్ని ప్రాంతాలలో రీపోలింగ్ జరుగుతుంది. నేటి పోలింగ్‌లో హిమాచల్ ప్రదేశ్‌లో కనీసం నాగాలాండ్‌లో కాని ఎట్టి దౌర్జన్య సంఘటనలు జరుగలేదు. ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. కొన్ని

(మిగతా 2వ పేజీలో)

స్త్రీలు ఎక్కువగా ఉన్న నియోజక వర్గాల సంఖ్య తగ్గుదల

హైదరాబాద్ మార్చి 2 (పిటిఐ)

1967లో సాధారణ ఎన్నికల నాటికి యీనాటి అర్ధాంతర ఎన్నికల సమయానికి రాష్ట్ర నియోజకవర్గాలలో స్త్రీ వోటర్లు పురుషుల వోటర్ల సంఖ్యకంటే [illegible]

నాలుగు సంవత్సరాల క్రితం 22 లోకసభ నియోజక వర్గాలలో పురుషుల కంటే స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉండేది ఈనాడు 17 లోకసభ నియోజక వర్గాలలో మాత్రమే స్త్రీలసంఖ్య ఎక్కువగా ఉన్నది ఈసారి పురుషుల సంఖ్య ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల పేర్లివి

తెలంగాణా: గుంటూరు నెల్లూరు, నాగర్‌కర్నూల్ మహబూబ్‌నగర్

అన్ని స్థానాలలోనూ ప్రజాసమితి విజయం: చెన్నారెడ్డి విశ్వాసం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 2

ఎన్నికల సమీపన జరిగిన ఉత్తర్వులను తిప్పివేయడం అధికారదుర్వినియోగం చేసున్నదని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి నేడిక్కడ ఉన్నారు

గత రెండువారాలలో వరంగల్ జిల్లాలో ఎనిమిదిమంది సమితిఅధికారులను హోమ్ మంత్రి టెలిఫోనుపై అప్పుడప్పుడు బదిలీ చెయించారని ఆంధ్రనగరాల విలేకరుల పత్రికల సంపాదకులతో ఇష్టగోష్ఠి ఏర్పాటు సందర్భంగా శ్రీ చెన్నారెడి తెలిపారు

ప్రజాసమితి అభ్యర్థులను ఓడించడానికి అధికారకాంగ్రెస్‌పార్టీ ఎన్నో పథాల అధికార దుర్వినియోగం చేసున్నదని అయన విమర్శించారు

అధికార కాంగ్రెస్ మజ్లిస్ కమ్యూనిస్టుపార్టీలతో పొత్తు కుదుర్చుకోవడంవల్ల తెలంగాణా ప్రజలు తమ లక్ష్యసిద్ధికోసం మరింత కృతనిశ్చయులై ఉన్నారని శ్రీ చెన్నారెడ్డి అన్నారు

ప్రజాసమితి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు బాలా చోట్ల విద్యార్థులపై అత్యాచారాలు జరిపిన సంఘటనలు తన దృష్టికి వచ్చాయని అయన చెప్పారు

ఎన్నికల ప్రచారంకోసం ప్రజాసమితి వద్ద తగినంత ఆర్థికబలం ప్రచార సాహిత్యం మన్నగునవి లేకపోయినప్పటికి అధికారకాంగ్రెస్ అన్ని విధాల అనుచిత విధానాలను అవలంబిస్తున్నప్పటికి సమితి 14 స్థానాలను గెలుచుకుంటుందని శ్రీ చెన్నారెడ్డి స్పష్టంచేశారు ఒక్కొక్క స్థానంలో సమితి అభ్యర్థికి వచ్చే మెజారిటీలలో తేడా ఉన్నప్పటికి అన్ని స్థానాలు ప్రజాసమితికే దక్కుతాయనీ. ప్రతిపోట్ల కనీసం లక్షవోట్ల మెజారిటీతో తమ అభ్యర్థులు విజయం సాధిస్తారని అయన అన్నారు

1969 వ సంవత్సరంలో తెలంగాణా ఉద్యమం తీవ్రంగా ఉన్న రోజులో ఉన్న ఉత్సాహం ఇప్పుడు తిరిగి కన్పించినదనీ సమితి ప్రచార సాహిత్యాన్ని సరఫరా చేయలేకపోయినప్పటికి, స్థానికులే ప్రచార సాహిత్యం అచ్చువేసుకున్నారనీ, పత్రచోట ప్రానికులు ముందుకు వచ్చి, సర్వవిధాల సమితి అభ్యర్థులకు సహాయసహకారాలందిస్తున్నారని శ్రీ చెన్నారెడి చెప్పారు

ఈ ఎన్నికలు తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తీకరించనందువలనే నిర్ణయానికి తెలంగాణా ప్రజలందరు వచ్చారనీ అయన వ్యక్తం చేసారు

14మంది సమితి అభ్యర్థులుతలంగాణా ప్రజల పక్షాన ఒక్కొక్కరుగా వ్యవహరించగలరని అయన అన్నారు.

500 మంది నక్సలైట్లుగల లోకసభలో 14 మంది ఎక్కువ ప్రజాభిప్రాయాన్ని వెయ్యలేకపోయినా తెలంగాణా ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కాంక్షను మరకట్టడంతో కాపుగలరనీ అయని వివరించారు

లీడర్ పత్రిక సంపాదకుడు శ్రీ మనీర్ జమాల్ మొదట శ్రీ చెన్నారెడి ప్రభృతులకు స్వాగతం పలికారు త్వరలో "లీడర్" పత్రిక దిన పత్రికగా మారనున్నట్లు అయన ఈ సందర్భంలో చెప్పారు

ఒక్కరే వోటు చేసిన గ్రామం

కొంబాలు, మార్చి 2 (యు ఎన్ ఐ)

కోపెర్‌గామ్ నియోజక వర్గంలోని గంజేరి అనే గ్రామంలోని 661 మంది వోటరులో నిన్న ఒక్కరే వోటు వేసారని ఇక్కడికి అందిన సమాచారము వల్ల తెలుస్తున్నది.

ఇంతకాలంగా తమ గ్రామాన్ని నిర్లక్ష్యము చేసినందుకు నిరసనగా ఆ గ్రామ ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు.

నార్వే మంత్రివర్గం రాజీనామా

ఆస్లో మార్చి 2 (యుఎన్ఐ)

నార్వేలో అధికారంలో ఉన్న కిన్స్‌టర్వేడిప్ మిశ్రమ మంత్రివర్గం నేడు రాజీనామా చేసింది యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో ప్రవేశానికి నార్వేయత్నాలగురించిన వివాదం రాజీనామాకు దారి తీసినది.

అస్సాం సరిహద్దులలో పాకిస్తాన్ సేనల కేంద్రీకరణ

కరీంగంజ్, మార్చి 2 (పి.టి.ఐ)

అస్సాంలోని కరీంగంజ్ దర్మనగర్ సరిహద్దులలో పాకిస్తాన్ తన సైన్యాలను కేంద్రీకరించినట్లు విశ్వసనీయ వర్గాలవల్ల తెలిసింది

నల్లెట్ జిల్లా సరిహద్దులలోని స్థావరాలైన గోలాపగంజ్ చురీబాయ్ విషయాలు తదితర చోట్లకూడా పాకిస్తాన్ తన సైన్యాన్ని కేంద్రీకరించింది.

చుర్‌బాయ్‌లో తన సేనలను నిలిపేందుకు ఒక రసాయనిక ఎరువుల గోదాన్‌ను పాకిస్తాన్ ప్రభుత్వం ఆక్రమించుకుంది.

అస్సాం సరిహద్దులలో ఇతర చోట్లకూడా పాకిస్తాన్ తన సేనలను కేంద్రీకరిస్తున్నది.

జనసంఘ సభపై కాంగ్రెస్ ప్రచార కరపత్రాల వర్షం

న్యూఢిల్లీ, మార్చి 2 (యు.ఎన్ ఐ)

నేడు మధ్యాహ్నం ఇక్కడి బోట్ క్లబ్‌లో జనసంఘం అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి ప్రసంగిస్తున్న ఎన్నికల ప్రచార సభపై కాంగ్రెస్ ప్రచార కరపత్రాలను విమానంలో నుండి వెదజల్లగానే సభలోనివారు "ఇందిరా గాంధీ హాయ్ హాయ్" అని సిగ్గు సిగ్గు అని నినాదాలు చేసారు

ఇందిరా గాంధీ పార్టీ వారు ప్రతి విషయాల సభలను ఈ విధంగా భగ్నం చేసే నప్పటికి ప్రజలు లక్ష్యపెట్టరాదనీ అయినా ఇది ఏమి ప్రజాస్వామ్యమో బోధపడడం లేదని శ్రీ వాజపేయి అన్నారు.

మర్ఫీ
రేడియోలు మరియు ట్రాన్సిస్టర్ల మధురమైన ధ్వనితో
murphy radio
Delights the home!
సంగీత శ్రావ్యతను అనుభవించి, ఆనందించండి
NO INITIAL PAYMENT
పద్ధతిని అవి మీకు లభిస్తాయి.
ఆదుర్దాతో నిరీక్షించిన క్రొత్తరకం మర్ఫీ మస్తానా 3 బాండ్స్, పోర్టబుల్ ట్రాన్సిస్టర్ మీకు నెలకు రూ 25-/కు లభిస్తుంది.
* మరియు ఇంకెన్నో మర్ఫీ సమూనాలు
* రిపేర్లు గ్యారంటీగా చేయబడును
* మీ పాత రేడియోలను తెచ్చి క్రొత్త మర్ఫీ రేడియోలను మరియు ట్రాన్సిస్టర్‌లు మార్చుకొనండి.
దిగువ వారివద్ద లభించండి
మే ఫేయర్ ఎంటర్ ప్రైజస్
చిక్కడపల్లి, హైదరాబాదు-20 ఫోన్: 27280
సులభమైన వాయిదాలపైన మీకు దిగువ వస్తువులుకూడా లభిస్తాయి నైలెక్స్, టుట్టుమిషన్లు, ఫ్యాన్లు, కుకర్లు, రకారు ప్లేయర్లు మరియు సోహామ్ లేడ్స్
(BAP)




గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 58
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

పంచాంగం

బుధవారం— మార్చి 3

స్వస్తిశ్రీ శాంధ్రమాన సౌరాణ మాసు సంవత్సర ఫాల్గుణ శుక్ల పంచమి సాయంత్రం గం. 7-49 ని.ల వరకు, తదుపరి అష్టమి కృత్తిక నక్షత్రము గం. 3-39 ని.ల వరకు. తర్వాత రోహిణి నక్షత్రం లేదు.

దిన మంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారము ప్రారంభము, సంతకము, శీఘ్రరంగ సంబంధ విషయములు, గృహప్రవేశ యంత్ర పూజలు, ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్‌లు, బహిరంగ సభలు, బంధువుల నుండి సహాయ కోరుట శుభము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపార ఒప్పందములు సంగీత, నాటక శాంత విప్రరంగ సంబంధ విషయములు ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్‌లు బహిరంగ సభలు శుభము

వ్యాపారరంగం:- సెంటు బంగారములు ఫ్లాటులు షేర్లు ధర హెచ్చును కూలెలు, మానెగిలెలు, వ్రత్తి, జనవనాక, యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 3 మార్చి 1971

ఎన్నికలు: పూర్వోత్తర ఫలితాలు — (2)

ఎన్నికల అనంతర ఫలితాలు సృష్టించబోయే రాజకీయ వ్యవస్థ. అధికారాన్ని చేబట్టే నాయక బృందం. నేటికంటె దారుణంగా పరిణమించకండా "ముందు జాగ్రత్త" పడవలసినది ప్రజలు;— అనగా వోటర్లు;-ఎన్నికలకు దారితీసిన తతంగమూ అభ్యుదయం పేరిట సామ్యవాదం పేరిట పాలకవర్గం వారు యథేచ్ఛగా ప్రవర్తించి తెచ్చిపెట్టిన అనర్థాలను అనుభవిస్తున్న ప్రజానీకం అడుగడుగున వంచనకులోనవుతున్నారు;- ఇకనైనా మేల్కొనాలి.- నినాదాల జోలపాటలు వింటూ నిద్రమగతలో ఆశలు పెంచుతున్నా,- నాయకులు ఎంపికచేసిన ఉద్దేశాలను మాత్రమే తెచ్చుకుని తదనుగుణంగా వోట్లు వేసినా, దగా పడతారు;-విషాద వర్తమానం కంటె విషాదతను భవితవ్యం అవతరిస్తుంది;- తప్పదు.

పరిశీలనాంశాలలో మొదటి భాగం నిన్నటి సంపాదకీయంలో ఉంది;- ఇది రెండవ భాగం.

జనావళి బాధలు యివ్వట్లో తీరవు; జాతీయ జీవనరంగంలో అన్ని విలువలనూ పాలకవర్గం వారు బహిరంగా శిథిలంచేసి ఎక్కడికక్కడ పోగుపెట్టారు;— రెండు సంవత్సరాల నుండి "అభ్యుదయ మాయాజాలాన్ని" ప్రదర్శిస్తున్నారు;— రేపు ఎవరు అధికారంలోకి వచ్చినా, నేటి బాధల నివారణకు చాలా సమయం పడుతుంది.

బతే- విచక్షణ గల జనావళికి ఒకే ఒక ముఖ్యాంశాన్ని లోతుగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి;- నేడు అనుభవిస్తున్న యాతనల్ని చాలునా?- ఇంకా ఎక్కువ బాధలు కావాలని సరదా పడుతున్నారా? బాధలు అధికమైన కొద్దీ హాయిగా ఉంటుందని ముచ్చటగా ఉంటే. ఒకవర్గం నాయకత్వాన్ని ఎన్నుకోవాలి;-అనగా నేటి బంధ్రజాలికులనే తిరిగి వరించాలి;-రాజకీయ రంగంలో దట్టంగా వ్యాపించిన అవినీతి అనే గందర భూమం ఇంకా మాటుగా ఉండాలనుకుంటే నేటినికృష్టపరిస్థితిని సృష్టించిన వారికే బాధ్యతను అప్పగిస్తే సరిపోతుంది

తమకు ఎటువంటి పాలకవర్గం కావాలో నిర్ణయించుకునే హక్కు ప్రజలకు నిండుగాఉంది;-అవినీతినీ, పదవీవ్యామోహాన్నీ, కాలుష్యాన్నీ, అసత్యాన్నీ, శిరసావహించి ఆరాధించే హక్కు సైతం పూర్తిగా ఉంది;- అది తిరుగులేని హక్కు;- కాదనడానికి వీలులేదు.

— "మాకు నీతిబాహ్య రాజకీయనేతలే కావాలి;—" అని మెజారిటీ సంఖ్యలో ప్రజలు పట్టుబడితే, వాళ్ళ కోర్కె నెరవేరుతుంది;- అవరోధాలుండవు.

కాని, నేటి నున్నిత సమయంలో జనావళి శ్రద్ధగా ఆలోచించాలి;- అటువంటి నాయకత్వాన్ని బుద్ధిపూర్వకంగా అభిలషిస్తున్నారా?-తమకు యిష్టం లేకపోయినా అటువంటి నాయకత్వం సంప్రాప్తిస్తున్నదా? ఆ సంగతి తెల్సుకోవాలి;- తాము కోరుకుంటున్న పాలకవర్గాన్ని ఎన్నుకునే అవకాశం వచ్చింది;— నీతిబాహ్య పరిపాలకులను తిరస్కరించి వేరొక పాలకవర్గాన్ని ఎన్నుకోవచ్చును. లేదా, యింకా యింకా దగాపడి అనుభవించవచ్చును;- నిర్ణయం ప్రజల చేతుల్లో ఉంది

అన్నీ తెలుసుకుని ఒక నిర్ణయానికి రావడం మంచిదిగదా?- భ్రాంతిలోపడి, కుప్పకనినాదాలను అమాయికముగా విశ్వసించి, తదనంతరం విచారిస్తే ఏంలాభం?- తప్పిదం ఎవరిది?- దొరికిన అవకాశాన్ని తెలివిగా తీసుకుని. అనాలోచితముగా ప్రవర్తిస్తే, స్వయంకృతాపరాధం అవుతుంది;- "ఇలావరిజమిస్తుందని తెలుసుకోలేకపోయాము."- అని ఎంత మోపించినా లాభం లేదు. అవకాశవాదులనూ, పదవీ వ్యామోహితులనూ, నిందించడం వృధా శ్రమ;— తమ ప్రలోభాల సంగతేమిటి?— అనుభవాలనుండి గుణపాఠం నేర్చుకోలేని ప్రజలు శిక్షనుభవించాలి

ఐతే ప్రజల అనుభూతి, ప్రేరణ మార్పుచెందాయి;- జాతిని ఉత్తేజపరచడానికి నేడు మహోన్నత నాయకులెవరూ లేరు;- సాధారణుల ప్రమాదవశాత్తూ ఉన్నత పీఠాలను ఆక్రమించి కూర్చున్నారు;- మంచిది;- దేశాన్ని పరిపాలించడానికి ఏదో ఒక వర్గం - పార్టీ,- బృందం.- అధికారంలో ఉండాలి;- పాలకులు రాజకీయ సుస్థిరతను సంరక్షించాలి;- వారి విధ్యుక్త కర్తవ్యమది;- దానితోపాటు ఆర్థిక రంగాన్ని వికసింపచేయాలి;— శాంతి భద్రతలను పక్షపాత రహితంగా కాపాడాలి;- తమ స్వప్రయోజనాల దృష్టిలో మత, వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టరాదు.

అవి కనీస విధులు;- వాటన్నింటినీ ఉల్లంఘించిన వారు జాతీయ జీవన విధానాన్ని ఎంతగా కలుషితం చేస్తున్నారో, మున్ముందు అటువంటి విపత్పరిణామాలు వస్తాయో. లౌకిక జ్ఞానంతో ప్రజలు ఆలోచించాలి

రెండు సంవత్సరాల నుండి దేశంలో రాజకీయ సుస్థిరత బాధాపూ అదృశ్యమైనది;— రాష్ట్రాలలో మంత్రివర్గ పతనాలు. అర్థాంతరంగా ఎన్నికల పర్వం ఎందుకు జరిగింది? పతనం ప్రెసిడెంటు పాలనలోకి వచ్చింది. అసత్య ప్రచారం;- కేరళలో,

చిన్నరాష్ట్రాల సాధన

లక్ష్యమని మిర్జా పకటన

పెద్ద రాష్ట్రాలకంటె చిన్న రాష్ట్రాలే అధికంగా జాతీయసమైక్యతకు దేశరక్షణకు, సమగ్రతకు తోడ్పడతాయని శ్రీ బాకర్ అలీమిర్జా అన్నారు చిన్న రాష్ట్రాలలో శాంతిభద్రతలు తక్కువగా ఉంటాయనీ, అభివృద్ధి కూడా త్వరగా సాధ్యమవుతుందనీ ఆయన అన్నారు.

ఫజలీ కమిషన్ ఏర్పాటుకు ముందు నుండి కూడా తాను చిన్నరాష్ట్రాల కోసం పోరాడుతున్నాననీ తెలంగాణా ఏర్పడ్డే వరకు తెలంగాణా కోసం పోరాడుతానని ఆతర్వాత కూడా తాను చిన్నరాష్ట్రాల కోసం పోరాటంసాగిస్తానని శ్రీ బాకర్ అలీ మిర్జా అన్నారు

ప్రజానమితి టికెట్టు ఇవ్వకపోయినా ఎందుకు పోటీచేస్తున్నారని ప్రశ్నించగా శ్రీ బాకరి అలీమిర్జా ఇలా అన్నారు

జయాపజయాలతో నాకు నిమిత్తంలేదు నేను ఒక లక్ష్యం కోసం సిద్ధాంతం కోసం పోరాడుతున్నాను తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి నిరాకరించినందుకు కాంగ్రెసు నుండి రాజీనామా చేసాను ప్రత్యేక రాష్ట్ర సాధన విషయంలో తెలంగాణా ప్రజానమితి నాయకత్వానికి శ్రద్ధ లేదనీ ఏక్షణమయినా ఈ లక్ష్యాన్ని వదలకొని ప్రత్యర్థులతో రాజీపడవచ్చని తెలిసిన తరువాత ప్రజానమితితో నాకుగల సంబంధాలను తెంచుకున్నాను ప్రజానమితిని కూడా వదలుకుంటే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్టే అవుతుందని అలా చేయవద్దని నామితులు నిలహా ఇచ్చినప్పటికీ లక్ష్యపెట్టలేదు. రాజకీయాలు నాకుఏమాత్రం లాభసాటివృత్తికాదు నాత్యాగంపట్ల చితకుదివట్ల సిద్ధాంతాల పట్ల గౌరవంగలవారు నాకు వోటువేసారు.

కాంబోడియాలో చమురు శుద్ధి కర్మాగారం ధ్వంసం

కమ్యూనిస్టు గెరిల్లా దళాల చర్య

నాంపెన్, మార్చి 2 (యు పి ఐ)

నాంపెన్‌కు 120 మైళ్ళదూరంలోగల కాంపాంగ్‌సాప్‌లోని చమురుశుద్ధి కర్మాగారంలో 80శాతాన్ని కమ్యూనిస్టు దళాలు నేడు నేలమట్టం చేసాయి.

కాంబోడియాలోఉన్న చమురుశుద్ధికర్మాగారం ఇదొక్కటే

కమ్యూనిస్టుదళాలు అక్కడి విమానాశ్రయంపైకూడా దాడిజరిపినందున దానిని మూసివేసారు.

మోర్టారుతో 16రౌండ్లు కాల్పులు జరిపి కమ్యూనిస్టులు విమానాశ్రయానికీ, కాంపాంగ్‌సాప్ పట్టణానికి మధ్యఉన్న రోడ్డును ఆక్రమించుకున్నారు

కాంపాంగ్‌సాయ్‌లో పరిస్థితి చూసేందుకు విమానంలో వెళ్ళిన పత్రికావిలేకరులను కాంబోడియా అధికారులు వెనుకకు పంపివేసారు

చమురుశుద్ధి కర్మాగారంనుండినుమారు 2వేలకుపైగా అడుగులఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకున్న కారుమబ్బులను విలేకరులు చూసారు

తెల్లవారుఝామున కమ్యూనిస్టుదళాలు మోర్టారు దాడిజరిపి చమురుశుద్ధి కర్మాగారంలో నాలుగు ఆయిల్ టాంకులను ధ్వంసంచేసారు

కర్మాగారంలోని మిగతా భాగమంతా కూడా పేలుళ్లు, మంటలతోనిండిపోయింది.

కమ్యూనిస్టుల దాడిలో నలుగురుకాంబోడియా సైనికులు. కొంతమంది చమురుశుద్ధి కర్మాగారం ఉద్యోగులు మరణించారని కాంపాంగ్‌సామ్ విమానాశ్రయంలోని అధికారులు చెప్పారు 11మంది సైనికులు గాయాలు తగిలాయి

ఈదాడిలో నలుగురు కమ్యూనిస్టులు చనిపోయారు.

నాంపెన్‌కు ఈశాన్యంగాఉన్న కాంపాంగ్‌చామ్ రాష్ట్రంలో కమ్యూనిస్టులు ఒక అమెరికన్ హెలికాప్టరును కూల్చివేసినందువల్ల అందులో నలుగురు సిబ్బంది మృతిచెందారని అమెరికా సైనిక కమాండ్ ప్రకటించింది.

అమెరికా బాంబుదాడులు

సైగాన్ (ఎ ఎస్ పి) దక్షిణవియత్నాంకు ఇరవైకిలోమీటర్ల ఉత్తరంగా ఉత్తర వియత్నాం స్థావరాలపై 16 అమెరికావిమానాలు బాంబుదాడులు జరిపాయని అమెరికా హైకమాండ్ ఇక్కడ ప్రకటించింది.

అమెరికా ఉత్తరవియత్నాంపై ఇటాంటి బాంబుదాడులు జరపడం ఈవారంలోఇది రెండవసారి

ఎవరెక్కువడబ్బు ఖర్చు పెడితే వారిదే గెలుపు

హోషంగాబాద్, మార్చి 2 (యుఎన్ఐ)

టికెట్టువద్ద టికాగుతున్న ఒక సామాన్యవిద్యార్థుడువెళ్ళి ఎవరు గెలుస్తారయ్యా ఇక్కడ అని అడిగితే "ఎవరెక్కువ డబ్బు ఖర్చుపెడితే వాళ్ళు" అని ఆయన పత్రికావిలేకరులకు సమాధానమిచ్చారు

అధికార కాంగ్రెస్ పక్షాన మంత్రి నీతిరాజసింగ్ చౌదరి ఆయనకుప్రత్యర్థిగా ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీద్వారకా ప్రసాద్ పాఠక్ ఈ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న ప్రతిపక్ష కాంగ్రెసు సంయుక్త సోషలిస్టు పార్టీ జనసంఘం స్వతంత్ర పార్టీలు పతిపక్ష కూటమితోబాటు పి ఎస్ పి. కూడా ఈ ఇండిపెండెంట్ అభ్యర్థిని బలపరుస్తున్నాయి. లోగడ పి యస్ పి నాయకుడు శ్రీ హెచ్.పి కామత్ ఈ నియోజకవర్గంనుండి ఎన్నికైనారు.

శ్రీపాఠక్ తొలుత పతిపక్షకాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషను దాఖలుచేసారు ప్రతిపక్ష సంఘటన ఆయనను బలపర్చినది

ఎన్నికలలో పోటికి సిద్ధమైన శ్రీ హెచ్ పి కామత్ చివరివరకు వోటర్ల లిస్టులో తనపేరు ఉన్నదీలేదీ చూసుకోకుండా చివరి క్షణాన నామినేషన్ వేయడానికై వోటర్ల లిస్టు చూడగా దానిలో తనపేరు లేకపోవడంతో నిరాశా నిస్పృహలతో దిగజారిపోయి శ్రీపాఠక్‌ను అభిమిలాది ఆయనను ఇండిపెండెంటుగా ప్రకటించుకోవాలని కోరారు అలా అయితే తమ పార్టీయైన పి. ఎస్ పి బలపర్చగలుగుతుందని శ్రీకామత్ ప్రాధేయపడి ఆయనను ఒప్పించారు

ఎన్నికల ప్రచారానికి నేడే ఆఖరురోజు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారపర్వం రేపు సాయంత్రం 5 గంటలకు పరిసమాప్తమవుతుంది

మొత్తం 41 నియోజకవర్గాలలో హేమాహేమీలమధ్య జయాపజయాలను తేల్చే పోలింగ్ తేదీ ఇరవైమూడో రోజులుఉన్నది. ఎన్నికలకు సర్వత్రాన్నాహాలు పూర్తయినవి మార్చి 5వ తేదీన ఉదయం 8 గంటలకు 21 జిల్లాలలోని 28000 కేంద్రాలలో పోలింగ్ ప్రారంభమవుతుంది

జంటనగరాలు

ప్రచారానికి ఇరవైఎక్కువ వ్యవధి లేకపోవడంవల్ల జంటనగరాలలో వివిధ అభ్యర్థుల వద్దనూ 50 పైగా బహిరంగ సభలు జరిగాయి,

రాష్ట్రంఅంతటా ఒకేరోజు పోలింగ్ జరగడం ఇదేమొదటివర్యాయం 1967లో మూడు రోజులపాటు పోలింగ్ జరిగింది. అంతకు పూర్వం ఎన్నికలలోఐదురోజులు కూడా జరిగింది

మార్చి 5వ తేదీనాడె పోలింగ్ పూర్తయినప్పటికీ వోట్ల లెక్కింపుమట్టకు 10వ తేదీన ప్రారంభమవుతుంది అటుతర్వాత రెండు రోజులలో ఎన్నిక ఫలితాలన్నీ ప్రకటితమవుతాయి కిందటిసారి ఎన్నికలలో పోలింగ్ పూర్తయిన మరునాడే వోట్ల లెక్కింపు పారంభమైనది.

ఇప్పుడు ఎన్నికలలో పోటి చేస్తున్నంతమంది అభ్యర్థులు మునుపెన్నడూ పోటి చేయలేదు 1967 ఎన్నికలలో 166 మంది మాత్రమే పోటిచేసిన 41 నియోజక వర్గాలలో ఇప్పుడు 207మందిఅభ్యర్థులు ఉన్నారు. అన్ని నియోజక వర్గాలలోకి సికింద్రాబాద్‌లో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్నారు ఒకరిద్దరు పోటి నుండి నిష్క్రమించినట్లు పకటించినప్పటికి వోటర్లను తికమక పెట్టేంత మంది అభ్యర్థులు ఇప్పటికి రంగంలో ఉన్నారు.

ఆదిలాబాద్, బెల్లంపల్లి. చిత్తూరు, తిరువతి నియోజక వర్గాలలో ముఖాముఖి పోటి జరుగుంది.

పెద్ద నియోజక వర్గాలలో బహుముఖ పోటీలు ఉన్నప్పటికి. అభ్యర్థుల సంఖ్య 1962లో 8.42 1967లో 4.08 ఉండగా ఇప్పుడు 5.06 ఉన్నది

ఇండిపెండెంట్లు

1967లో 61మంది మాత్రమే ఇండిపెండెంట్లు ఉండగా ఇప్పుడు 93 మంది రంగంలో ఉన్నారు. కిందటి జనరల్ ఎన్నికలలో పోటిచేసిన 61మంది ఇండిపెండెంట్లలోని 44 మందికి డిపాజిట్లు దక్కలేదు. 1962లో పోటిచేసిన 44 మంది ఇండిపెండెంట్లలో 28మంది డిపాజిట్లు పోగొట్టుకున్నారు

దాదాపు అన్ని రాజకీయ పక్షాలు ఈ సారి అభ్యర్థులను పోటికి నిలబెట్టాయి కొత్తగా వచ్చిన రెండు రాజకీయ పక్షాలు తెలంగాణా ప్రజానమితి, తెలంగాణా కాంగ్రెసు తెలంగాణలోని లోమ్మిది జిల్లాలలో పోటి చేస్తున్నాయి. మైనారిటి అండ్ లేబరుపార్టి, బ్యాకవర్డ్ క్లాసెస్ మహాసభ, రామరాజ్య నిరక్షర్తు మొదటిసారిగా అభ్యర్థులను నిలబెట్టాయి.

1967లో పోటిచేసిన కాంగ్రెసు ఈసారు రెండు పక్షాలుగా చీలిపోయింది అధికార కాంగ్రెసుపార్టి అభ్యర్థులసంఖ్య 87 తెలంగాణా ప్రజా సమితి 14 మందిని తెలంగాణా కాంగ్రెస్ ఎదుగరిని. పతిపక్ష కాంగ్రెసు 12 మందిని కమ్యూనిస్టు పార్టి ఏడుగురిని, స్వతంత్ర పార్టి తొమ్మిది మందిని. మైనారిటి అండ్ లేబర్‌పార్టి ఆరుగురిని. మార్క్సిస్టుపార్టి. జనసంఘం తొరి ఐదుగురిని. ఎస్, ఎసి. పి. ఇద్దరిని పోటికి నిలబెట్టాయి

పోటిచేస్తున్న అభ్యర్థులలో, రద్దయిన లోక్‌సభ సభ్యులు 28 మంది ఉన్నారు 20 మంది శాసన సభ్యులు కేంద్ర మంత్రులు ఐదుగురు, రాష్ట్ర మంత్రులు ఇద్దరు రంగంలో ఉన్నారు

ఇద్దరు: అక్కచెల్లెళ్లు, శ్రీమతి రాధాబాయ్ ఆనందరావు (అధికార కాంగ్రెస్), శ్రీమతి రాణి రుద్రమదేవి (ప్రతిపక్ష కాంగ్రెస్) భద్రాచలం నుండి పోటి చేస్తున్నారు హిందూపురం నియోజకవర్గంలో అన్నదమ్ములు - శ్రీ బయ్యప్పరెడ్డి, శ్రీ రవీంద్రరెడ్డి పోటి చేస్తున్నారు

ఆదోని ఎస్. జి రంగా శ్రీశాలం నుండి పోటి చేస్తుంటే ఆయన భార్య శ్రీమతి భారతీదేవిరంగా ఒంగోలు నుండి పోటి చేస్తున్నారు

అధికార కాంగ్రెస్ నిధిపేటలోనూ, కడపలోనూ కమ్యూనిస్టుపార్టి అభ్యర్థులను బలపరుస్తున్నది విశాఖపట్నంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ తెన్నేటి విశ్వనాథాన్ని హైదరాబాద్‌లో శ్రీ బదుద్దీన్ తయ్యబీని బలపర్చుతున్నది

పతిపక్ష కాంగ్రెస్ స్వతంత్ర, జనసంఘం, ఎస్ ఎస్. పి మధ్య ఎన్నికల ఒప్పందాన్ని పురస్కరించుకుని 27 స్థానాలను ఈ నాలుగు పార్టీల తరపున ఒకే అభ్యర్థి పోటి చేస్తున్నారు. ఇందులో ఎక్కువ స్థానాలు ఆంధ్ర ప్రాంతంలోనే ఎక్కువ ఉన్నాయి. గుంటూరులో కమ్యూనిస్టు పార్టి, మార్క్సిస్టు పార్టి మధ్య పోటి తీవ్రంగా ఉన్నది

రద్దయిన లోక్‌సభలో అధికార కాంగ్రెస్ సభ్యులు 24 మంది ఉన్నారు ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు 10 స్వతంత్ర 8, కమ్యూనిస్టు ఒకరు ఇండిపెండెంట్లముగురు

అధికారకాంగ్రెస్ సభ్యులలో ఐదుగురు ప్రజానమితిలో చేరారు.

కోసాఆంధ్రలో ప్రధాని ఇందిరాగాంధి పేరవడంతో అధికారకాంగ్రెస్‌కు విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి ఐతే వెనుకబడిన రాయలసీమలో శ్రీ సంజీవ రెడ్డికి పట్టుకుబడి కలిగిన నియోజకవర్గాలలో, పతిపక్షకాంగ్రెసుదెబ్బతీయడానికి అధికారకాంగ్రెస్ కీలకపాత్ర వహిస్తున్నది

తెలంగాణాలో తెలంగాణా ప్రజానమితికి అధికార కాంగ్రెసుకు మధ్య పోటి ముమ్మరంగా ఉన్నది

కొత్త వోటర్లు

1967 లో రెండు కోట్ల 10 లక్షల మంది మాత్రమే వోటర్లు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య రెండు కోట్ల 28 లక్షలకు పెరిగింది అంటే 16 లక్షల మంది కొత్తగా వోటర్లయినారు

అసెంబ్లి ఎన్నికలు లేకపోవడంవల్లనేమి ఎన్నికల ప్రచారాన్ని పెరిగిపోవడం వల్లనేమి కిందటి సారికంటెఇప్పుడుఎన్నికల ప్రచారం ఉధృతంగాలేదు. ఐనప్పటికి వెనుకటికంటె ఈసారి ఎక్కువమంది వోట్లు వేస్తారని అనుకుంటున్నారు

విద్యార్థులు ఈ సారి రంగంలో ప్రవేశించి, ప్రత్యక్ష రాష్ట్రవాదులకే వోట్లు వేస్తామని తలిదండ్రులతో పతిజ్ఞచేయిస్తున్నారు తెలంగాణాలోని మారుమూల పాంతాలలో సైతం వోటు వృధా చేయరాదనే పట్టుదల కనిపిస్తున్నది.

హర్తాళ్ వల్ల ఢాకాలో పౌరజీవనం స్తంభన

అవామీలీగ్ కార్యక్రమంపై పచారంసాగకుండా చేయడానికి యాహ్యాఖాన్ ఆంక్షలు

న్యూఢిల్లీ మార్చి 2 (యు ఎన్ ఐ)

జాతీయ అసెంబ్లి సమావేశాలను నిరవధికంగా వాయిదావేయడంవల్ల నిరసనగా అవామీలీగ్‌నాయకుడు షేక్‌ముజిబుర్ రహమాన్ విజ్ఞప్తిపై నేడు జరిగిన సార్వత్రిక సమ్మెతో తూర్పుపాకిస్తాన్ రాజధానినగరమైన ఢాకాలో పౌరజీవనం ఒకవైపు స్తంభించిపోగా పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ మరోవైపు తన సైనిక పాలనను మరింత కట్టుదిట్టం చేసుకోవడానికిచర్యలు గైకొన్నారు.

అత్యధిక మెజారిటితో అవామీలీగ్‌ను గెలిపించడంద్వారా ప్రజలు ప్రకటించిన నిర్ణయాన్ని తోసి రాజని అసెంబ్లీ సమావేశాలను వాయిదా వేయడంవల్ల తూర్పు పాకిస్తాన్‌లో నిన్ననే నిరసన ప్రదర్శనలు ప్రారంభమైనాయి

యాహ్యాఖాన్ చర్యపట్ల నిరసన ప్రకటించవలసినదిగా రహమాన్ చేసినవిజ్ఞప్తిని పురస్కరించుకొని ఢాకాలో నేడు దుకాణాలు, పాఠశాలలూ, ప్రభుత్వ కార్యాలయాల నిర్బంధితోనహా అన్ని తరగతులవారూ హర్తాళ్ జరిపారు.

తూర్పుపాకిస్తాన్ ప్రజలు నిన్ననే నిరసన ప్రదర్శనలు ప్రారంభించడంతో రేడియో, టెలివిజన్ కేంద్రాలకు సైనికులు కావలాకాయడం ప్రారంభించారు యాహ్యాఖాన్ ప్రభుత్వం గైకొన్న చర్యలవల్ల ఉద్రిక్త వెంకాపడంతో నేడుఢాకానగర వీధులలోకూడా సైనికులు గస్తీ తిరుగుతున్నారు

దేశ సమైక్యతకు భంగకరమైన వార్తలనుకాని,వ్యాసాలనుకాని,ప్రకటనలనుకానీ ప్రచురించరాదని నిషేధిస్తూ యాహ్యాఖాన్ ప్రభుత్వం నేడు ఒక సరికొత్తచర్య గైకొన్నది. ఆ నిబంధనను ఉల్లంఘించే వారికి వదేళ్ళవరకు కఠినశిక్ష విధిస్తారు.

నూతన రాజ్యాంగానికి ప్రతిపదికగా అవామీలీగ్ సూచించిన ఆరు సూత్రాల కార్యక్రమంవల్ల దేశసమైక్యతకు ముప్పు వాటిల్లినదని పశ్చిమ పాకిస్తాన్ నాయకులు ఒకవైపు ప్రకటించగా మరోవైపు ఆ కార్యాక్రమాన్ని గురించి ప్రచారం చేయకుండా నిరోధించడానికి యాహ్యాఖాన్ ప్రభుత్వం అదర్శ గైకొన్నది.

నేటి సమ్మెవిజయం ఢాకా నగరానికి మాత్రమే పరిమితమైనప్పటికి తూర్పుపాకిస్తాన్‌లోని మరికొన్ని ప్రాంతాలలోకూడా సమ్మె జరిగినట్లు సమాచారం అందినది

రైళ్ళను, విమానాల నర్వీసులనుకూడా ప్రజలు రద్దుచేయించారు.

రేపు తూర్పుపాకిస్తాన్ అంతటా సమ్మె జరగనున్నది.

కమ్యూనికేషన్ సౌకర్యాలన్నీ బంద్ కావడంతో ఢాకాకు మిగతా ప్రపంచానికి మధ్య సంబంధాలన్నీ తెగిపోయాయి

తంతితపాలా, టెలిఫోన్, విమానికసంస్థల సిబ్బందితోనూ ఉద్యోగులు యావన్మంది హర్తాళ్‌లో పాల్గొన్నారు

విద్యార్థుల ప్రదర్శన

పదివేలమందికిపైగా బెంగాల్ విద్యార్థులు నేటి ఉదయం ఢాకా విశ్వవిద్యాలయంవద్దనేరి నిరసన ప్రదర్శనలు జరిపారు

మొత్తంమీద ఆ ప్రదర్శన శాంతియుతంగానే జరిగినప్పటికీ కొన్ని దుకాణాలను ముఖ్యంగా మద్యశాలలను లూటీ చేశారు

పద్యార్థులు కర్రలు చేతధరించి వీధులలో తిరుగుతూ పాకిస్తాన్ పతాకాలను చించివేసారు

"స్వతంత్ర బెంగాల్"

"స్వతంత్ర బెంగాల్" అనే నినాదాలు కల అట్టలు చేతధరించి వేలాది మంది కార్మికులు విద్యార్థులు, న్యాయవాదులు, ప్రభుత్వోద్యోగులూ నిన్న నగరవీధులలో ఊరేగింపు జరిపారు

ఆగ్రహోదగ్రులైన ప్రజలు పాక్ పతాకాన్ని తగులబెట్టారు.

"జై బంగ్లా" నినాదాలుచేస్తు ఫుట్‌బాల్ స్టేడియంపై దాడిజరిపి కుర్చీలన్ని పోగుచేసి దగ్ధం చేసారు.

అదికసంఖ్యలో సైనికులను ఢాకాకు తరలిస్తున్నట్టు అధికవర్గాలవారు చెప్పారు

ఇంకా తమ వలసపాలనను కొనసాగించుకోవలమని కుట్రదారులు ఆశిస్తూ ఉంటే అంతకంటే మూర్ఖత్వం మరొకటి ఉండదని రహమాన్ హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్ స్వతంత్రమైనట్టు ఏకగ్రీవంగా ప్రకటిస్తారా అని ప్రశ్నించగా మార్చి 7వ తేదీన జరిగే కార్యక్రమాన్ని ప్రకటించగలనని ఆయన చెప్పారు

ఎన్నికల బహిష్కరణకు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2

వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటిచేస్తున్న శ్రీ బాగంటి శంకరరావు విప్లవ కమ్యూనిస్టుపార్టి అభ్యర్థిగా చిత్రీకరిస్తూ కొన్ని పత్రికలలో వచ్చిన వార్త కేవలం అసత్యమని రాష్ట్ర విప్లవ కమ్యూనిస్టు కమిటి ఒక ప్రకటనలో ఖండించినది.

ఎన్నికల బహిష్కరణకు ఒక వైపున తాము తీవ్రంగా ప్రచారం చేస్తుంటే ఇటువంటి అసత్య కల్పనలతో ప్రజలను పెడమార్గం పటించడానికి జరుపుతున్న యత్నాలను కమిటీ పంగా ఖండించినది

ఇటువంటి వార్తలను మానివేయకుండా బూర్జువా పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరించి, పజాయుద్ధ వందాన అనునిరంతరంద్వారా భారతప్రజల విముక్తికి పాటుపడాలని కమిటి విజ్ఞప్తిచేసినది

నక్సలైట్ పార్టీ విజ్ఞప్తి

బూర్జువా పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరించి సాయుధ పోరాట వందాన చేపట్ట వలసినదిగా మార్క్సిస్ట్ లెనినిస్ట్ కమ్యూనిస్ట్ పార్టి తెలంగాణ ప్రాంతీయ కమిటి పేరొక ప్రకటనలో విజ్ఞప్తి చేసినది.

మరికొంతకాలం కోట్లాదిమంది కార్మిక ప్రజలపై తమ దోపిడిని సాగించుకోవడానికి జరిపే యత్నాలలో భాగమే ఈ ఎన్నికలు అని ఆకమిటి విమర్శించినది

బూటకపు ప్రజాస్వామ్యపు పార్లమెంటరీ వంధా ప్రజాశక్తుల పలితాలు నేడు దేశంలో తాండవిస్తున్న దారిద్ర్యం, విదర్శనమని దాని సద్వినియోగం నిజమైన పొపులిజం నిర్మాణానికి సాయుధ పోరాట వందాయే సరియైన మార్గమనికమిటి ప్రజలకు విజ్ఞప్తి చేసినది

ప్రశాంతంగా పోలింగ్

(1వ పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలలో పురుషులకన్నా స్త్రీలు అధికసంఖ్యలో పాల్గొన్నారు హిమాచల్ ప్రదేశ్‌లోని నాలుగు స్థానాలకు అధికార కాంగ్రెస్ పోటి చేస్తున్నది మూడు స్థానాలకు పతిపక్ష కాంగ్రెస్ తన అభ్యర్థులను నిలిపినది. జనసంఘం రెండు స్థానాలకు లోక్‌దళ్ పార్టి రెండు స్థానాలకు కమ్యూనిస్టు పార్టి స్వతంత్ర పార్టి ఒక్కొక్క స్థానానికి పోటిచేస్తున్నవి వారిలో 7 మంది ఇండిపెండెంట్లు పోటి చేస్తున్నారు

ఉత్తర ప్రదేశ్ బిహార్‌లలో రేపుపోలింగ్ జరిగే నియోజకవర్గాలలో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆమె మంత్రిమండలి సహచరులు పలువురు పోటి చేస్తున్న నియోజకవర్గాలున్నాయి

రేపు మొత్తం 78 లోక్‌సభ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది దాదాపు 2 కోట్ల 80 లక్షల మంది ఓటర్లు రేపు తమ వోటు హక్కును వినియోగించుకుని అవకాశం లభించుతుంది నాగాలాండ్‌లో కూడా రేపు పోలింగ్ జరుగుతుంది

రేపు పోలింగ్ జరిగే నియోజకవర్గాలలో ఉత్తర ప్రదేశ్‌లో 38 బిహార్‌లో ఒకటి నాగాలాండ్‌లో ఉన్నవి

రేపటి రెండవవిడత పోలింగ్ ఉత్తర ప్రదేశ్‌లోని 88 నియోజకవర్గాలలో 80, బిహార్‌లోని 50 నియోజకవర్గాలలో మువ్వదిమంది అభ్యర్థులు పోటి చేస్తున్న అభ్యర్థుల భవితవ్యం నిర్ణయం అవుతుంది పలితాలు మార్చి ఒక్క రోజు లోపల తర్వాత వెల్లడి అవుతాయి.

ప్రధాని పోటి చేసే నియోజకవర్గం రాయ్‌బరేలీలోని ఐదు నియోజకవర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది మిగతా మూడు నియోజకవర్గాలలో మార్చి 15న పోలింగ్ జరుగుతుంది

పోలింగ్ తొలిరోజున నిన్న బిహార్‌లోని 12 పోలింగ్ కేంద్రాలలో జరిగిన దౌర్జన్యకాండలు మాత్రమే అరాజకతలో పూర్తి

హింసాపిధానం చేపట్టిన పార్టీలను నిషేధించాలి

జయప్రకాశ్ నారాయణ్ సూచన

కలకత్తా మార్చి 2 యు.ఎన్.ఐ.

బెంగాల్‌లో ఎన్నికలను వాయిదావేసి ఇటువంటి పరిస్థితిని నివారించని రాజకీయ పార్టీలను నిషేధించాలని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న సూచించారు.

నిన్న సర్వోదయ నాయకులను పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన కొన్ని పార్టీలు కటువు ప్రజాస్వామ్యాన్ని వాడుకుంటూనే రాజకీయ హింసాకాండ కొనసాగిస్తున్నాయని. దాని ఎల్లవాడకేమీ ఒరగబోదని అన్నారు

శ్రీ హేమంత కుమార్ బసు హత్యను నిన్న మళ్లీ సన్నాహాలు కుట్రపోట్లు పొడవడాన్నిగురించి ప్రస్తావిస్తూ శ్రీ జయప్రకాశ్ ప్రజలపేరు చెప్పుకునే పార్టీలు స్వేచ్ఛాయుతమైన నిష్పాక్షికమైన ఎన్నికలు జరగకుండా ఇటువంటి దాడులకు పాల్పడడాన్ని నిషేధించడం ఏమీ బాగాలేదని అన్నారు.

గ్రామసభల ఏర్పాటుకు జయప్రకాశ్ సూచన

కలకత్తా, మార్చి 2 (యు.ఎన్.ఐ.)

1976లో జరిగే జనరల్ ఎన్నికల బదులైనా పశ్చిమబంగలో గ్రామ సభలను ఏర్పాటుచేయాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న సూచించారు

ప్రస్తుతం జరుగుతున్నట్టు పార్టీఅభ్యర్థులను గ్రామంపై రుద్దడం కాకుండా గ్రామ సభలు తమ గ్రామానికి పాలనిర్వహణ వహించదగిన అభ్యర్థిని ఎంపికచేసేవిధంగా కాలాలని ఆయన సూచించారు

అలాచేసినట్లయితే వర్గ కక్షా స్వామ్య వ్యవస్థలో వాంఛనీయమైన మార్పులు వస్తాయని. ప్రజాస్వామ్యం పునాదులలో మంచి ఉపయోగపడుతూ శక్తివంతమైన వ్యవస్థగా రూపొందుతుందని అన్నారు.

మల్యాల సమితిలో విద్యాగోష్ఠి

మల్యాల, మార్చి 2

కరీంనగర్ జిల్లా మల్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్. మల్లారెడ్డి అధ్యక్షతన ఇటీవల విద్యాగోష్ఠి కార్యక్రమం జరిగింది

సమితి ప్రాంతానికి చెందిన ప్రధానోపాధ్యాయులు విద్యావేత్తలు సర్పంచులు ఉపకార్యక్రమంలో పాల్గొని ప్రాథమిక పాఠశాలలకు అవసరమైన భౌతిక సదుపాయాలను సమకూర్చు నడత్తులు పాఠశాలలో బాలికలు ఇతర వేర్పాటుల బారినిపడకుండే మార్గాలనుగురించి సవిస్తరంగాచర్చించారు

అంతకుముందు సమితి విస్తరణాధికారి శ్రీ సి వెంకటనర్సయ్య, గొప్పలోచర్చించే అంశములను సభ్యులకు తెలియ జేసారు

బాలుర అభివృద్ధి అధికారి శ్రీ జహూర్ అలీ గోష్ఠిలో పాల్గొన్నారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రాజ రెడ్డి పై అంశాలపై చదివి వినిపించారు. సమావేశంలో వివిధబృందములకు చెందిన పాయకులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు.

సమితి విద్యాశాఖ ఉప విద్యాధికారి శ్రీనివాసరావు వందన సమర్పణ చేసారు

ఫించనుల చెల్లింపు తేదీ

హైదరాబాద్, మార్చి 2

పంచాయతీ ఎన్నికల సందర్భంలో మార్చి 6వతేదీ సెలవుదినంగా ప్రకటించబడినందువల్ల రక్షణ శాఖకు చెందిన పింఛనుదారులకు అరోజున చెల్లింపులు జరగవలసిన పింఛనులను మార్చి 11వ తేదీన చెల్లించడం జరుగుతుందని హైదరాబాదు మాహాబూబ్ ట్యాంకు పథకమున్న పింఛనుపే మాస్టరు తెలియపుతున్నారు

అంచనాల సంఘం సమావేశం

హైదరాబాద్, మార్చి 2

రాష్ట్ర శాసనసభకు చెందిన అంచనాల సంఘం మార్చి 8 9 తేదీలలో తిరుపతి కొండమీద సమావేశమై శ్రీశైలం ప్రాజెక్టు పైన మహాయిదా నివేదిక అంతిమంగా ఆమోదించే విషయం పరిశీలిస్తుంది

నాలుగు పార్టీల సంఘటనకు మెజారిటీ ఖాయమని అటల్ బిహారీ వాజపేయి ప్రశాభావం

న్యూఢిల్లీ, మార్చి 2 (యు.ఎన్.ఐ.)

ఈ లోకసభ ఎన్నికలలో ప్రజాస్వామిక సంఘటనకు మెజారిటీ రావడం ఖాయమని అయితే ప్రధాన మంత్రిగా ఎవరు ఉండాలన్న విషయం ఎన్నికల తర్వాతనే నిర్ణయిస్తామని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి నిన్న ఇక్కడ అన్నారు.

ఇక్కడి దొడ్డ బహిరంగ సభలో ప్రసంగించిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు తమ నాలుగుపార్టీల సంఘటన సుస్థిరమైన ప్రభుత్వాన్ని స్థాపించగలదన్న నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు

చివరకు భారతీయ క్రాంతిదళ్ కూడా సంఘటనలో చేరితీరుతుందని ఆయన అన్నారు.

మల్యాల సమితి గ్రామ హరిజన వాడలలో విద్యుద్దీకరణకై ఏర్పాటు

మల్యాల, మార్చి 2

కరీంనగర్ జిల్లా మల్యాల పంచాయతీ సర్వసత్య సమావేశం గత శనివారంనాడు సమితి అధ్యక్షుడు శ్రీ ఎమ్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది

ఆత్మకూర్ సర్పంచ్ శ్రీ జి వెంకట మాధవరావుమృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సత్యులు ఒక నిముషం మౌనంపాటించారు

విద్యుచ్ఛక్తి సరఫరా అయిన సమితి గ్రామాలలోని హరిజన వాడలలో విద్యుదీకరణ చేయడానికిగాను ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు గ్రామ పంచాయతీలు తీర్మానం ఆమోదించి పంపగలందులకు సమావేశంలో సత్యులను కోరారు

గ్రామస్వరాజ్యనిధి చెంబటి మూగవారి సంక్షేమనిధికై విరాళాల సేకరణ గురించి సత్యులు చర్చించారు.

నాగర్‌కర్నూల్ సమితి ఉపాధ్యాయ భవనానికి శంకుస్థాపన

[ఆంధ్రభూమి విలేకరి]

నాగర్‌కర్నూల్, మార్చి 2

నాగర్‌కర్నూల్ పంచాయతీ సమితికి చెందిన ఉపాధ్యాయ భవనానికి శాసన సత్యుడు శ్రీ వి ఎస్ గౌడ్ ఇటీవల శంకుస్థాపనచేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విధాన పరిషత్ సత్యుడు శ్రీ వి వి రావువారాధి అధ్యక్షత వహించారు

ఉపాధ్యాయులనుండి 5 వేల రూపాయల విరాళం సేకరించడం జరిగింది. భవన నిర్మాణానికై 10 వేల రూపాయలు వ్యయమవుతుందని అంచనా వేసారని. విగిరిన ద్రవ్యానికై పురప్రముఖుల సహకారం అవసరమని కార్యదర్శి నివేదికలో శ్రీ జగుపతిరావు తెలియచేసారు.

తమ పూర్తి సహకారం అందచేయగలమని సమితి అధ్యక్షుడు శ్రీ బి జంగిరెడ్డి శాసనసత్యుడు శ్రీ వి ఎస్ గౌడ్ తమ ప్రసంగాలలో తెలియచేసారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తెరంగి విద్యా బోధన చేయాలని వారు అన్నారు

ఉపాధ్యాయ భవన ప్రాముఖ్యతను జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ శ్యామసుందర్ రెడ్డి వివరించారు.

విద్యార్థుల అభివృద్ధికై ప్రతి ఉపాధ్యాయుడు తమ విద్యుక్తధర్మం పాటించాలని అధ్యక్షోపన్యాసంలో శ్రీ వి రాఘవాచారి కోరారు.

నాగర్‌కర్నూల్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ.రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ భవన నిర్మాణ అవశ్యకతను వివరించారు

శ్రీ బి బుచ్చయ్య వందన సమర్పణ చేసారు

జడ్ స్టాన్ జ్ఞానరులో సరస్వతీ సాహిత్య కళామండలి

హైదరాబాద్ మార్చి 2

ముషీరాబాద్ పాంతంలోని జమిస్తాన్ పూదులో సరస్వతీ సాహిత్య కళామండలి కార్యవర్గ ఎన్నికలు ఇటీవల శ్రీ వి స్వామి అధ్యక్షతన జరిగాయి ఈ కింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు: శ్రీ డి నర్సింగ్‌రావు ఉపాధ్యక్షుడు: శ్రీ వి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి: శ్రీ ఆర్. ప్రభాకర్ యాదవ్ సహాయ కార్యదర్శి: శ్రీ వి రవీందర్, ఆర్గనైజర్: శ్రీ ఎ నూర్యనారాయణ. శ్రీ వి నారాయణరావు కోశాధికారి: శ్రీ కె వకష్

మరి 19 మంది సభ్యులు.

అశ్వాపురం పంచాయతీ ఘర్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 2

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ యస్ సిద్దారెడ్డి ఇటీవల బూర్గంపాడు సమితిలో పర్యటించినప్పుడు అశ్వాపురం గ్రామంలో పంచాయతీ ఆఫీసు భవనానికి ప్రారంభోత్సవం చేశారు ఈ భవనం 1 వేలరూపాయలతో నిర్మించబడినది గ్రామసర్పంచ్ శ్రీ డి. నాయ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

హుబ్లి కార్పొరేషన్‌లో కొంతమంది ప్రతిపక్ష కాంగ్రెస్‌కు రాజీనామా

హుబ్లి మార్చి 2 (యు ఎన్ ఐ)

హుబ్లి- ధార్వార్ కార్పొరేషన్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు మరికొంత మంది అధికార కాంగ్రెస్‌లో చేరారు

ఇంతకుముందు కొంతమంది సభ్యులు పార్టీ విరాయించడంతోనే అసలు కార్పొరేషన్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్ మెజారిటీ కోల్పోయినది ఇప్పుడు మరికొంతమంది రాజీనామా చేయడంతో ప్రతిపక్ష కాంగ్రెస్‌కు మరింత బలం తగ్గిపోయింది.

ఇటీవలే వచ్చాయి!

స్ట్రీట్ లైట్ మరియు రమ్యమైన రకములలో

డే లైట్ బ్రాండు ఫ్లోరెసెంటు పిక్చర్లు

సంప్రదించండి: మెసర్స్ నటరాజ్ ఎలక్ట్రికల్స్,

కర్బలామైదాన్ మహాత్మాగాంధీరోడ్డు. సికింద్రాబాదుకి

ఫోన్: 75012 మరియు 75728 టెలెగ్రా: 015/359

రెడీ స్టాకులనుండి: ఫ్లోరెసెంటు ట్యూబు రూ 7.50 మాత్రమే;

B.A.P.

గ్యాస్ స్టా రూ. 45/-

(మిగతా ధర సులభమైన వాయిదాలపై)

గ్యాస్ స్టౌను ఉపయోగించి మీ వంట ఖర్చును తగ్గించుకొనండి ఇది అధునికమైనది సురక్షితమైనది మరియు లక్కువ ఖర్చు గలది ముందు రూ 45/- చెల్లించి మిగతా ధరను నెలకు రూ 23/- చొప్పున వాయిదాలపై చెల్లించండి. అర్థరు ఖరీదేసిన నెలనుండి నెలసరి వాయిదాలు చెల్లించవలెను కాని మొత్తం చెల్లింపు మాత్రము స్టౌ తీసుకొన్న వెంటనే చెల్లించవలెను

ది ఎన్‌లైటెడ్ వర్క్స్

(స్థాపితం: 1963)

1-1-259/19 కోఠి రీగల్ థియేటర్

ఫోన్: 34806

దిక్కుడవల్లి హైదరాబాద్-20

(KHAN & SONS)

వస్త్రాల నియోజక వర్గంలో

మీ వోటు వేయండి

Fashions

వీరు విక్రయ దారులు మాత్రమే కారు

విక్రయం తరువాతకూడా సేవ చేస్తారు

(A.A.)

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్ణ ఆరోగ్యాన్ని పొందుటకు సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి

(20 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డ్)

వీరసమ్ వరమూల జలహీనత చికిత్త ద్వారా వయం లేకుండా మీ సమస్యలు తీరినాక్షణం తుదవంతం లేకుండా వరమూల జలహీనతను మందుల ద్వారాకాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా వయం చేయబడును

సంప్రదించు వేళలు: ఉ 8-00నుండి 1-00 గంటల వరకు సా 4-00 నుండి రాత్రి 9-30 వరకు

రాయ్ మెడికల్ హాల్

మొదటి అంతస్తు సిటీలైట్ మరియు రోడ్ మహేశ్వర్ జ్యూలీసెంటర్ సికింద్రాబాద్ ఫోన్: 72184

వివాహములకు మరియు వేసవి కాలమునకు

సరిక్రొత్త నమూనాలు వచ్చాయి!

జీ అండ్ పుల్‌షర్టులు, లఖ్నవికుర్తాలు, నైట్‌సూట్లు, స్త్రీలకు నైట్ ప్యాంట్స్ మరియు గౌనులు

అన్ని సైజులలో లభిస్తాయి

బాత్‌సూట్స్, ప్రాకులు, బెల్‌సూట్స్, నైలాన్ పాంటీస్

అన్ని రకముల హోజరీస్

బనియన్లు, డ్రాయర్లు, బ్రాసరీస్

బెడ్ షీట్స్, టవల్స్

హాల్సెస్టుటోన్ మరియు సిల్వర్ అర్మూర్ దుస్తుల డీలర్లు

Ram's APPAREL

652, RASHTRAPATHI ROAD SECUNDERABAD - 3 PHONE: 75412

సుప్రసిద్ధ రీజెంట్ దుస్తులు సూపరుబజారు

నాంపల్లి మరియు సికింద్రాబాద్‌లలో లభిస్తాయి.

(A.A.)

ఉచిత కానుకలు

లక్కీ కూపనుగల వారికి ఈ దిగువ తెల్పిన ఉచిత కానుకలను అందజేయు ఒక సరికొత్త పథకాన్ని దిగువ వారు ప్రవేశ పెట్టారు.

ఆర్. కె. ఎంటర్ ప్రైస్

1. జనాత్ ఎయిర్‌కూలర్
2. రాలీస్ టేబుల్ ఫ్యాను.
3. జనాత్ మిక్సర్ (జూనియర్)
4. సిన్నీ ఫ్యాను 12"
5. ప్రవర్ కుక్కర్ 6.25
6. జనాత్ ఓవెన్ (చిన్నది)
7. కరత్ కెటిల్, ఎగ్‌బీటర్ మరియు మిల్క్ పాట్
8. రికార్డ్ ఆటో మేటిక్ బరనర్ (మర్చి టైప్)
9. కాఫీ పెర్కొలేటర్
10. జనాత్ జాన్-ఆటో మెటిక్ బరనర్
11. టేబుల్ లాంప్
12. నైట్ లాంప్

రూ. 25/- మేరకు ఆర్. కె ఎంటర్ ప్రైస్ వారి వద్ద ఏ వస్తువుల నైనా కొనుగోలు చేసి, ఒక లక్కీ ఉచిత కానుక కూపన్‌ను పొందండి

త్వరపడండి; వెంటనే సంప్రదించండి.

ఆర్. కె. ఎంటర్ ప్రైస్

ఆబిడ్ సర్కిల్, ప్యాలెస్‌టాకీస్ కాంపౌండు హైదరాబాదు. ఫోన్ 44402

నరతమైన రంగులకు అధునాతనమైన ప్యాన్లు. ఎయిర్‌కూలర్లు, ప్రెషర్ కుక్కర్లు, స్టౌవ్స్, కాకెట్ మరియు అప్లియన్సులు లక్ష్యమగు ఆధునిక స్టోరుమ్.

ఈ వారం మిక్సీ వ్యవధి 1-3-71 నుండి 14-4-71 వరకు

'డ్రా' తేది. 15-4-71

పేరాల భరతశర్మ అష్టావధానం

సికిందరాబాద్, మార్చి 2

గత శనివారంనాడు సాయంత్రం తాలాగూడలోని రైల్వే జూనియర్ కళాశాల ఆలుగు పారన్వతనమితి వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ పి. ఆర్. ఆర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు అష్టావధాని శ్రీ పేరాల భరత శర్మకు సన్మానం జరిగింది

సభకు స్థానిక కవి ప్రముఖులైన శ్రీ మజ్జి నన్నిధానం సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షత వహించారు

ప్రార్థనానంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వేదుల రామకృష్ణమూర్తి అతిథులకు స్వాగతం చెప్పారు కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ నన్నిధానం రామశాంతి వర్మ అమ్మశాస్త్రి ముఖ్యాతిథుల నిద్దరినీ సభకు పరిచయంచేస్తూ వారి విద్యాప్రతిష్ఠాన్ని సభికులకు తెలియజేశారు

అష్టావధాని శ్రీ పేరాల భరతశర్మ అష్టావధానంలోని వివిధాంశాలను మనోరంజకంగా నిర్వహించారు

సభికులలో ఒకరిచ్చిన "హాలమును మ్రింగి లోకమున కాపదలావిన దిట్ట తుతడే" అనే సమస్యలు సమర్థవంతంగా పూరిస్తు శివపరంగా "హాలాహలమును మ్రింగి..." అని పద్యాన్ని చెప్పారు.

దత్తపదిలో వెలయంతిమాల. అంజలి, జమున, సావిత్రి అనే సినిమా తారలపేర్లు ఉండేట్లూ పద్యం ఋషిపరమైనవర్ణనలిగి ఉండేట్లు పూరించాలని సభికులలో ఒకరు కోరగా "వైకుంఠ మహనీయ వైజయంతి మాల" అని ప్రారంభించి పద్యాన్ని రసవంతంగా వినిపించారు.

పాఠశాలను పానశాలగా, విద్యార్థులను ఉన్మత్తులుగా, పద్యమును మద్యముగా వర్ణిస్తూ చెప్పవలసిందిగా సభికులు కోరగా ఒక సినిపద్యంలో అవర్ణనలన్నీ కలిపి పాటిలో తత్త్వోపదేశాన్ని కోడించి విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఆపద్యాన్ని పూరించేశారు

చివరికి ఒకరు "కాముడు లింగడున్ కలసి కియ్యము కట్టిరి ఇందిరమ్మకున్" అనే పాదం ఉండేట్లు రసవత్తరమైన పద్యాన్ని శ్రీ భరతశర్మ వినిపించారు.

విశిష్టమైన రీతిలో అష్టావధానం చేసిన శ్రీ భరతశర్మకు సారస్వత సమితి పక్షాన 116 రూపాయలు బహూకరించారు

ముఖ్యాతిథు లిద్దరికి గౌరవ పురస్సరంగా శాలువలు కప్పారు

కిందటి సంవత్సరం పారన్వత సమితి పోటీలలో నెగ్గినవారికి బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంలోనే సారస్వత సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనటం జరిగింది శ్రీ పర్వతం పరేంద్ర ప్రసాద్ (అధ్యక్షుడు) శ్రీ విన్నకోట బావిరాజు (కార్యదర్శి) శ్రీ బొమ్మకంటి కృష్ణమోహన్ (కోశాధికారి)

మల్యాల సమితిలో పైప్రిపిల్ స్ప్రేయింగ్

మల్యాల, మార్చి 2

కరీంనగర్ జిల్లా మల్యాల పంచాయతీ సమితిలోని హానికరకము పరి పొలాలలో ఎలాంటి రోగాలు రాకుండా కాపాడుటకై పంద ఎకరములకు పైగా "పెర్రిపిల్ స్ప్రేయింగ్" అనేనూతనపద్ధతినమందులు చల్లారు సమితికి చెందిన పవర్ స్ప్రేయర్‌ను వాడుకుంటూ మొట్టమొదటి సారిగా ఈ ప్రాంతంలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు దీని ద్వారా సెర్రిప్లా సైకిన్, క్యూమాన్ డెమ్మోక్రాస్ అనే ఈ మూడు క్రిమి సంహారక ఔషధాలను పంట పొలాలలో ఎలాంటి రోగాలు రాకుండా కాపాడవచ్చని అనుభవముపల్ల తెలుసుకున్నారు.

50 పైసలు తగ్గింపు



ప్రతి 500 గ్రాంల ప్యాకెట్టుమీద

త్వరపడండి! ఇప్పుడే కొనండి

ఈ విక్రయం మహారాష్ట్రా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ మరియు పైసూర్‌లలోని ముఖ్య పట్టణాల్లో.

బ్రూక్ బాండ్ రెడ్ లేబిల్

భారత దేశంలో విస్తారంగా అమ్మబడే టీ అకు

BB 6425

చిట్ టెండరు నోటీసు

నిజామాబాదు జిల్లాలోనున్న క్రింది పనులు చేయుటకుగాను సీలు వేయబడిన టెండర్లు, హైదరాబాద్ రూరల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీయర్ గారికి 15-3-71 తారీకు సాయంకాలము 3గంటలకుతీసుకొనబడి అదేరోజున సా॥3గంటల 30నిముషాలకు తెరువబడును. టెండర్లు లేక వారి అధికార ప్రతినిధులు హాజరుకుటకు అనుమతింపబడును.

టెండరు పత్రములకొరకు దరఖాస్తులు ఆఫీసు పనిచేయు రోజులలోను ఆఫీసు వేళలయందును 9-3-71 తారీకు వరకు తీసుకొనబడును. టెండరు పత్రములు పత్రములు 10-3-71 తారీకు నుండి 11-3-71 తారీకువరకు ఇవ్వబడును

ప్రతిపనికి టెండరు పత్రములకగు ఖరీదు మొత్తము (అమ్మకపు పన్నుతో సహా) రు. 20-60 పైసలు అధికారులు ప్రభుత్వమువారి ఏ కోశాగారములోనైనను, స్టేట్ బ్యాంక్ఆఫ్ హైదరాబాదిలోనైనను లేదా తదనుబంధ శాఖలలోను ఈ క్రింది లెక్కకు (Head of accounts) జమచేయవలయును.

"U-Remittance — Cash remittances III other remittances" — item adjustable P.W.D. — office — C — in favour of the Executive Engineer (R&B) నిజామాబాద్. ఇట్లు జమచేసిన సొమ్ము యొక్క చలానను, టెండరు పత్రములకొరకు ఇవ్వబడు దరఖాస్తులకు జతపర్చవలెను. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు

ప్రతిపనికి విగతా వివరములు (ధరావత్తు వూర్తి చేయవలసిన కాలము, వగైరా) సూపరింటెండింగ్ ఇంజనీయర్ గారి కార్యాలయము నుండికాని పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్‌గారి కార్యాలయమునుండికాని పొందవచ్చును

పనుల పేర్లు

నిజామాబాద్‌జిల్లాలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల అవరణయందు ఈ క్రింద వివరించిన గృహనిర్మాణము -

1. టుటు-బనియంత్రణ (సైరిలైజేషన్) గదులు.
2. ప్రత్యేక గదులు
3. కాలుర రోగచికిత్స (పేడియాట్రిక్స్) గదులు.
4. బయటరోగుల చికిత్స గృహసమూహము.

కె. కృష్ణమోహనరావ్.
ఎ/సి సూపరింటెండింగ్ ఇంజనీయర్
(ఆర్ అండ్ బి)
రహదార్లు మరియు భవనములశాఖ,
హైదరాబాద్
రూరల్ సర్కిల్, హైదరాబాద్

చిట్ టెండరు నోటీసు

ఆదిలాబాదు జిల్లాలోనున్న ఈ క్రింది పని/ చేయుటకుగాను సీలు వేయబడిన టెండర్లు, హైదరాబాద్ రూరల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీయర్ గారికి-18-3-71 తారీకు సాయంకాలము3గంటలకు తీసుకొనబడి. అదేరోజున సా॥ 3 గంటల 30నిముషాలకు తెరువబడును.టెండర్లు లేక వారి అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడును

టెండరు పత్రములకొరకు దరఖాస్తులు ఆఫీసు పనిచేయు రోజులలోను, ఆఫీసు వేళలయందును-15-3-71 తారీకు వరకు తీసుకొనబడును టెండరు పత్రములు 16-3-71 తారీకునుండి17-3-71తారీకు వరకు యివ్వబడును,

ప్రతిపనికి టెండరు పత్రములకగు ఖరీదు మొత్తము (అమ్మకము పన్నుతో సహా) రు 20-60 పైసలు. అధికారులు ప్రభుత్వమువారి ఏ కోశాగారములోనైనను, స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్ లోనైనను లేదా అనుబంధ శాఖలలోను క్రింది లెక్కకు (Head of accounts) జమ చేయవలయును

"U-Remittance — Cash remittances III other remittances" — item adjustable P.W.D. — office — C — in favour of the Executive Engineer (R&B) ఆదిలాబాద్ Hqrs. నిర్మల్ ఇట్లు జమచేసిన సొమ్ము యొక్క చలానను టెండరు పత్రముల కొరకు యివ్వబడు దరఖాస్తులకు జతపర్చవలెను. ఈ సొమ్ము ఎట్టిపరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

ప్రతి పనికి విగతా వివరములు (ధరావత్తు పూర్తి చేయవలసిన కాలము, వగైరా) సూపరింటెండింగ్ ఇంజనీయర్ గారి కార్యాలయము నుండికాని. పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్‌గారి కార్యాలయము నుండి గాని పొందవచ్చును.

పని పేరు

1 ఆదిలాబాదు జిల్లాలోని, నిర్‌మూర్-కాగజ్‌నగర్‌వద్ద, నవోదయార్థక పారిశ్రామిక గృహనిర్మాణ పథకమ్‌క్రింద 20 ఒక రూమ్ అద్దెగదుల రెండు క్వార్టర్లు గ 10 గృహ సమూహములు)ను, ప్రణుతము ఉన్న జేసీ మేఱతపై నిర్మాణంచుట.

కే కృష్ణమోహన్‌రావ్
ఏ/సి సూపరింటెండింగ్ ఇంజనీయర్
(ఆర్ అండ్ బి)
రహదార్లు మరియు భవనముల శాఖ,
హైదరాబాద్
రూరల్ సర్కిల్, హైదరాబాద్

రాష్ట్రంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఒప్పందం

ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఒకరినొకరు బలపరుచుకోవాలని నిర్ణయం

విజయవాడ, మార్చి 2 (పి టి ఐ)

రాష్ట్రంలోని ఏడు పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఒకరినొకరు బలపరుచుకునేందుకు మితవాద కమ్యూనిస్టు పార్టీతోమరియు ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం మార్క్సిస్టులు నల్లగొండ భువనగిరి, సిద్దిపేట విజయవాడ నియోజకవర్గాలలో మితవాద కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను బలపరుస్తారు

అదేవిధంగా మితవాద కమ్యూనిస్టు గుడివాడ, ఖమ్మం, మిర్యాలగూడాలలో మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులను బలపరుస్తారు

"ఇది చిరకాలంగా కొనసాగిన స్వతంత్ర జనసమ్మతి సమితిలను ఓడించే దుకు ఈ ఒప్పందం కుదిర్చుకున్నట్లు" మార్క్సిస్టుపార్టి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు

"నీలాటి రేవు" కావ్యంపై చర్చ

హైదరాబాద్ మార్చి 2

నవ్యకళాధారణ సంస్థ ఆధ్వర్యాన గత నెల 28వ తేదీన శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో శ్రీ తుమ్మగంటి విశ్వనాథశాస్త్రి రచించిన "నీలాటి రేవు" కావ్యంపై చర్చ జరిగింది. అంతకుముందు సన్న ప్రధాన కార్యదర్శి శ్రీ గంధం యోగేశ్ స్వాగతం చెప్పి, శ్రీ శాస్త్రి ప్రతిభావిశేషాలను వివరించి సాగించాలని కోరగా కవిత్వం సామాజిక పరిణామం కోసం రాయాలని అన్నారు

శ్రీ కె కిశోరెడ్డి దుర్గగుడి ఆధునిక కవిత్వం పరిశోధనగా మాట్లాడుతూ ఏ రూపంలో వెలువడినా చదువరులను ఉత్తేజపర్చేదిగా ఉండాలన్నారు శ్రీ కృష్ణశాస్త్రి కవిత్వంలో వక్రత వర్ధిల్ల ముమ్మరంగా కనిపిస్తుందన్నారు శ్రీ మిరియాల మాట్లాడుతూ సమాజంలో కవిత్వం ఒక అంశం అంటేదినీ కవిత్వం మానసిక చికిత్స వంటిది కనుక కవులు వాడుతున్న ఉపమాలు ప్రతిభావంతంగా ఉండాలనీ అన్నారు శ్రీ మిరియాల మాట్లాడుతూ కవిత్వానికి మూలం వక్రతే అనీ నన్నయ్య వేషమైన కవిత్వం తానిన వాడే మొదటి తిరగబడి వెందిన కవి అనీ అన్నారు. వనంగిడతో 'నీలాటి రేవు' రచయితను అభినందించారు.

అంతకు ముందు శ్రీ వదాని సత్యంతో 'అర్ష కవితాపథ' పరిచయ చేస్తూ సందర్భంగా 'నవ్యకళాధారన' సంస్థవారు కాలువేశ్వ. నిన్నాపించారు అందుకు శ్రీ సత్యం ఉచిత రీతిన సమాధానం చెప్పి, ఇకముందు కూడా ప్రకారంఇకమైన రచనలు చేయగలనని హామీ ఇచ్చారు శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ సుధామ వనంగించారు.

ఆ తర్వాత ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో శ్రీయుతులు కె కిశోరెడ్డి, గంధం యోగేశ్ రమశ్రీ, ఉమాకాంత్, విజయదాసు కాళ్ళ లింగన్న, కమాల కందూరి మూర్తియుమారి, మంత్రిప్రగడ శేషాబాయి మొదలైనవారు కావ్యగానం చేసారు

శ్రీ వనంతరావు వెంకటరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
2-3-71

తల్లి కొప్పులు	84-00	88-00
తక్కి "	70-00	75-00
వచ్చలు	65-00	70-00
వనుపు	180-00	208-00
కందులు	108-00	110-00
ఎర్రకందులుచిన్నవి	90-00	95-00
పెసలు	115-00	120-00
మినుములు	130-00	135-00
శనగలు	85-00	90-00
ఉలవలు	59-00	61-00
బిలము	82-00	90-00
వట్టలు	60-00	68-00
తెల్లజిలకర	54-00	56-00
నల్ల కొప్పులు	54-00	55-00
మిర్చి	260-00	290-00
చింతపండు	80-00	175-00
ఎల్లిగడ్డ	80-00	120-00
ఉల్లిగడ్డ	16-00	19-00
గోధుమలు	110-00	125-00
ఎర్ర గోధుమలు	—	—
కుసుమలు	115-00	118-00
నువ్వులు	250-00	285-00
ఇతాలి పప్పులు	—	—
పెదవి	280-00	285-00
ఆముదాలు	150-00	151-00
పెద తంది వప్పు	160-00	163-00
చిన్న తంది వప్పు	184-00	186-00
మిపవ వప్పు	194-00	196-00
పెసర వప్పు	162-00	165-00
శనగ వప్పు	102-00	103-001
పిరిశనగ వప్పు	120-00	124-00
రచియాలు	190-00	220-00
ఇతాలి కాయ	125-00	180-00

గునగల్, చౌదరిపల్లి గ్రామాలకు వ్యవసాయ కమిషన్ అధికారి రాక

హైదరాబాద్, మార్చి 2

వ్యవసాయ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ బి శివరామన్ ఇటీవల గునగల్, చౌదరిపల్లి గ్రామాలలో పర్యటించి అక్కడ రైతులతో వ్యవసాయ సమస్యలను చర్చించారు. ఈ గ్రామాల రైతులు పరిశోధన విషయాలను తెలుసుకొని వాటిని అమలు పరుచుకున్నారు ఖమ్మం జిల్లాలో అధిక పంటల ఫలితాలను సాధించడానికి శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించుచున్నారు పశువైద్యశాఖ డిప్యూటి డైరెక్టరు డాక్టర్ రంగారెడ్డి శ్రీ బి శివరామన్‌తోకూడా ఈ గ్రామాలలో పర్యటించారు గ్రామస్తులు పాడిపశువులను పెంచి పాల ఉత్పత్తిని అధికంచేయాలని సమీకృత పాల పాడిపశువుల పథకం ద్వారా పాల పరిశ్రమను తగిన సౌకర్యాలు కల్పించబడుతాయని రైతులకు శ్రీ రెడ్డి చెప్పారు

వ్యవసాయ కమిషన్ ఉపాధ్యక్షుడు ఆకమిషనర్ యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి హెచ్ కృష్ణమూర్తి వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ బి సుబ్రహ్మణ్యం వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్, శ్రీ పి వి బేగ్ ఈ అధికారులు అందరు కలసి గునగల్‌లోని కూసారి పరిశోధన కేంద్రము చౌదరిపల్లిలోని ఖమ్మిసేద్యపు పరీక్షలను దర్శించారు

మర్యాపురం గ్రామానికి నీటిసరఫరా

హైదరాబాద్ మార్చి 2

కరీంనగర్ కలెక్టర్ శ్రీ యస్ వి గిరి కరవుకు సమీపంలో మర్యాపురం గ్రామంలో లక్షరూపాయల ఖర్చుతో ఏర్పాటు చేయబడిన మంచినీటి సరఫరా పథకాన్ని ఇటీవలే పాల్గొన్నారు అరిపాటు సర్వోదయ వ్యవస్థాయ కూలీల సంఘం అధ్యక్షులు శ్రీ అల్లెశిన్ ఈ సందర్భంలో ఒక నివేదికను సమర్పిస్తూ ఈ నీటిసరఫరా పథకానికి పథకం తత్వ వంటాయతీ శాఖ 87.500 రూపాయలు మంజూరుచేసిందని గ్రామస్తులు 12.500 రూపాయలు విరాళాలు సేకరించివారని తెలిపారు. వారు ఇంకా లోతుగా తవ్వడానికి బోరింగ్ స్కీంను సరఫరా చేయవలసిందని కలెక్టరును అభ్యర్థించారు

జమ్మూలో నక్సలైట్ సరాఫ్ అరెస్టు

జమ్మూ, మార్చి 2 (యు ఎన్ ఐ)

శ్రీరామ్‌ప్యారా సరాఫ్ అనే నక్సలైటును పోలీసులు నేడు ఇక్కడకు 80 కి॥మీ॥ దూరంలో గల పఠాన్‌కోట్ వద్ద అరెస్టు చేసారు

పోలీసులు శ్రీ సరాఫ్ కోసం కొంతకాలంగా గాలిస్తున్నారు

షోల్మరి ఆశ్రమంలోని సాధువు నేతాజీయేనని రామ్‌సూరత్‌రాయ్‌వాదన

న్యూఢిల్లీ మార్చి 2 (యు ఎన్, ఐ)

నేతాజీ నిజాయితీపరులను అంతరాలంపై దర్యాప్తు జరుపుతున్న షోల్మరి కమిషన్ నేడు ఇద్దరు సాక్షులనుండి వాఙ్మూలాలు తీసుకున్నది

షోల్మరి ఆశ్రమంలోని సాధువు "నేతాజీయేనని తనకు నమ్మకం కుదిరినట్లు గోరఖ్‌పూర్‌కు చెందిన ఉన్నారన్ను ఎఱ్ఱచీర శ్రీ రామ్‌సూరత్‌రాయ్ వాఙ్మూలం ఇచ్చారు

ఆ సాధువుతో తాను ఘాజ్లాదక పొయి నప్పటికి 1964 అక్టోబరు 17న జరిగిన రామలీల వర్ణనసమయంలో ఆయన దాలా దగ్గరగా చూసానని శ్రీ సూరత్‌రాయ్ తెలిపారు

నేతాజీ 1945లో సింగపూర్‌లోని ఆజాద్ హిందుస్థాన్ స్కూలుకు వచ్చినపుడు తాను ఆయనను అక్కడ చూసానని శ్రీ సూరత్‌రాయ్ విల్లడించారు 1946లో తాను సింగపూర్ వెళ్లానని మూడేళ్ల తరవాత ఆజాద్ హిందు ఫౌజులో చేరానని ఆయన తెలియ జేసారు

ఆ తరువాత ఉదయ్‌పూర్ విశ్వవిద్యాలయానికి చెందిన శ్రీ మదన్‌మోహన్ పాఠక్ వాఙ్మూలం ఇచ్చారు షోల్మరి ఆశ్రమంలోని సాధువు నేతాజీయేనని తాను చెప్పడానికి కారణం దాక్టుమెంట్లు మాత్రమేనని 1960లో ఉదయ్‌పూర్‌కు వచ్చిన రిటిక్ దేవిగా హరిహర మహారాజ్ అందజేసిన సమాచారమే తనకు ఆధారమని ఆయన తెలియ జేసారు.

"రాయ్‌బరేలి జాగాహె"

రాయ్‌బరేలి మార్చి 2 (యు ఎన్ ఐ)

"రాయ్‌బరేలి జాగాహె గాత్ వారాయణ్ జగాహె" (రాయ్‌బరేలి మేల్కొన్నది, రాత్రివారాయణ వలాయనం చిత్రగించారు)

ప్రధాని శ్రీమతి ఇందిర పోటీచేస్తున్న రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గంలోని బర్వాలిలో పోలింగ్ ముగిసిన తర్వాత జరిపిన ఊరేగింపులో ప్రజలు పైవిధంగా నినదించారు

ఇక్కడ సంయుక్త సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ రాజ్ నారాయణ్ అనే ప్రధాన ప్రత్యర్థి

ఊరేగింపులో జరిపాలు రతిలిచి వ శ్రీ కూడా పాల్గొన్నారు

రాయ్ బరేలి పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఐదు స్థానాలలో ఒక్కటి అమ్వా లిలో మాత్రమే నిన్న పోలింగ్ జరిగింది

యు.పి.లో కూడా ఒక కేంద్రంలో పోలింగ్ వాయిదా

లక్నో మార్చి 2 (యు ఎన్ ఐ)

బహ్రాయిచ్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని బహరాయిచ్ అసెంబ్లీ స్థానంలో నిన్న అల్లర్లవలన పోలింగ్ నిలిపివేసినట్టు ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలిసింది

ఇందుకు సంబంధించిన వివరాలు తెలియలేదు పోలీసులకు కూడా తన సంబంధానికు సంబంధించిన వివరాలుఅందలేదు

బహ్రాయిచ్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ రామచంద్రవికల్ ప్రతిపక్షకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కిమ్రవకాష్ పోటీచేస్తున్నారు

భారతీయ క్రాంతిదళ్ అభ్యర్థితో సహా ఇక్కడ మరో ఐదుగురు అభ్యర్థులున్నారు

బెంగాల్ రక్షణసమితి స్థాపించాలని కరియప్ప సూచన

బొంబాయి మార్చి 2 (పి టి ఐ)

నక్సలైట్ విధ్వంసకాండలు దేశంలోని ఇతర ప్రాంతాలను కబళించకుండా నిరోధించడానికై ఇప్పుడయినా ఈ విషయంలో ఏకాభిప్రాయం గల జాతీయ నాయకులు బెంగాల్‌లో ప్రవేశించి 'బెంగాల్ రక్షణ సమితి'ని ఏర్పాటు చేయాలని ఆచార్ కరియప్ప సూచించారు

బెంగాల్‌లో శాంతిభద్రతలు పూర్తిగా భగ్నమైనవనీ ఎక్కడ చూచినా సమ్మెలు సాగుతున్నాయనీ వాత్సలా బూటిలు నిర్భయంగా సాగిస్తున్నాయనీ ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి జాతీయ దృక్పథంగల నాయకులు ముఖ్యంగా మొరార్జీ దేశాయి, అటల్‌బిహారీవాజ్‌పేయి యం. ఆర్ మసానీవంటి నాయకులు ఈ విషయంలో శ్రద్ధవహించాలని అన్నారు

తాను ఎన్నికైతే లోక్‌సభలో ఇండిపెండెంట్ సభ్యునిగానే వ్యవహరిస్తూ దేశ రక్షణకూ స్వాతంత్ర్యానికీ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలియ జేసారు.

"రాయ్‌బరేలి జాగాహె"

రాయ్‌బరేలి మార్చి 2 (యు ఎన్ ఐ)

"రాయ్‌బరేలి జాగాహె గాత్ వారాయణ్ జగాహె" (రాయ్‌బరేలి మేల్కొన్నది, రాత్రివారాయణ వలాయనం చిత్రగించారు)

ప్రధాని శ్రీమతి ఇందిర పోటీచేస్తున్న రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గంలోని బర్వాలిలో పోలింగ్ ముగిసిన తర్వాత జరిపిన ఊరేగింపులో ప్రజలు పైవిధంగా నినదించారు

ఇక్కడ సంయుక్త సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ రాజ్ నారాయణ్ అనే ప్రధాన ప్రత్యర్థి

ఊరేగింపులో జరిపాలు రతిలిచి వ శ్రీ కూడా పాల్గొన్నారు

రాయ్ బరేలి పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఐదు స్థానాలలో ఒక్కటి అమ్వా లిలో మాత్రమే నిన్న పోలింగ్ జరిగింది

'కొరియాలో మరో యుద్ధానికి తుంట్ర'

అమెరికాపై చైనా, ఉత్తర కొరియాల ఆరోపణ

టోక్యో, మార్చి 2 (ఎ.పి)

కొరియాలో మళ్ళీ యుద్ధం తీసుకురావడానికి అమెరికా కుట్ర పన్నుతున్నదని చైనా, ఉత్తర కొరియాలో ఆరోపించాయి. అమెరికా, దక్షిణ కొరియాల సైనిక విన్యాసాలు ఆ కుట్రలో భాగమేనని ఆదేశాలు ఆరోపించాయి.

పరీక్షా ఫలితాలు త్వరలో ప్రకటించాలని విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2

ఉస్మానియా విశ్వవిద్యాలయ వివిధ పరీక్షల ఫలితాలు ఇంకా ప్రకటించక పోవడం వల్ల సైఫాబాద్ సైన్సుకళాశాల విద్యార్థి నాయకుడు శ్రీ బి సుదర్శన్‌రెడ్డి, సికింద్రాబాద్ సైన్సు కాలేజి నాయకుడు శ్రీ ఏ రాజమల్లారెడ్డి తమ ఆందోళన వ్యక్తపరిచారు పరీక్షా ఫలితాలను వెంటనే ప్రకటించాలని కోరుతూ వైస్ ఛాన్సలర్‌కు మెమొరాండం సమర్పించనున్నట్టు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

గుంటూరుజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల మూకఉమ్మడి సెలవు

(ఆంధ్రభూమి విలేకరి)

తెనాలి, మార్చి 2

గుంటూరుజిల్లా సహకార కేంద్రబ్యాంకు ముందు బుచ్చిరామయ్య వేరు నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు

గుంటూరుజిల్లా వివిధ భాగాలలోకల రెండువందల ఎనిమిదిమంది జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఉద్యోగులు తమ కోర్కెల సాధనకై మూకఉమ్మడిగామారు రోజులు సెలవుపెట్టారు 80 మంది ఉద్యోగులు రేపే నిరశనదీక్ష పూనారు

బ్యాంకు ఉద్యోగులు తెనాలి వీధులలో వేరు ఊరేగింపు తీశారు. తొలగించిన ఉద్యోగులను వెంటనే ఉద్యోగాలలోకి తీసుకోవాలని నినాదాలు చేశారు

జనాభా లెక్కల సేకరణలో వివరాలు సరిగాతెలపాలని ఖత్రీలకు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 2

జనాభా లెక్కల సేకరణ సందర్భంగా వివరాల సేకరణకు వచ్చేవారికి ఖత్రీ (క్షత్రియ) అందరూ తమ మాతృభాష హిందీ అని చెప్పాలనీ ఖత్రీసభ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఇతర తెలిసిన భాషలు అన్ని వివరాల కోసం ప్రాంతీయభాష అయిన తెలుగును మొదట పేర్కొనాలనికూడా ఈ సంఘం ఖత్రీలను కోరింది.

RAJASTHAN STATE LOTTERIES

అనుదిన డ్రా ఫలితాలు
'డ్రా' తేదీ 28-2-1971
ఒక బహుమతి రూ 1000/-
టిక్కెట్టు నెం A-359973
నాలుగు బహుమతులు (ప్రతిది) రు:500/-
టిక్కెట్ల నెంబర్లు:
B-201688, C-39952, D-206961, E-108752
మిగతా సీరీస్‌లో పై నెంబర్లుగల టికెట్లకు ప్రతిదానికి రు: 50/- చొప్పున 20 కన్సోలేషన్ బహుమతులు
డైరెక్టర్: స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్ జైపూర్

RAJASTHAN STATE LOTTERIES

అనుదిన డ్రా ఫలితాలు:
'డ్రా' తేదీ 1-3-1971
ఒక బహుమతి రూ 1 000/-
టిక్కెట్టు నెం. B-001060
నాలుగు బహుమతులు (ప్రతిది) రూ. 500/
టికెట్ల నెంబర్లు
C-431599, D-013561, E-272562, A-297993
మిగతా సీరీస్‌లో పైనెంబర్లుగల టికెట్లకు ప్రతిదానికి రు 50/-ల చొప్పున 20 కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్ రాజస్థాన్, జైపూర్

నిజామాబాదు నియోజక వర్గం నుంచి పార్లమెంటు సీటుకు పోటీ చేయుచున్న

వీర తెలంగాణా అభ్యర్థి

శ్రీ వి. భీమరావుకే మన ఓటు

వీరుమైన తెలంగాణా ఓటరు మహాశయులారా!

అన్యాయముగా అక్రమముగామన తెలంగాణా పీఠ ప్రతినీకమును సిలువపూర దోచుకొని పంది కొక్కుల వలె బలిసిపోతున్న దొంగ నాయకుల.

దొంగ వ్యాపారుల కుట్రలను అరికట్టి పతి తెలంగాణా పౌరునికూడా ఒక వీరునిగా తయారుచేసే మాత్రైమాత్ర ప్రణాళికను ఆమోదించు ప్రతి ఓటరు నాకే ఓటువేసి నన్ను మీ ప్రతినిధిగా గెలిపించుటని తెలంగాణాను వీర తెలంగాణాగా మార్చడానికి సహకరించ పార్థన తెలంగాణా నిజముగా అభివృద్ధి కావాలని కోరుకొనే వారిని మాతమే నేను ఓట్లను అర్థిస్తున్నాను.

మూడు సూత్రముల ప్రణాళిక

1వ సూత్రము:-ప్రతిరోజు కనవడి రమలోడ్చే కూలీలకు, కార్మికులకు కనీస రోజు కూలీ రూ 6/-లు ఇవ్వవలెను.

2వ సూత్రము:-ప్రతిపౌరునికి ఉచిత వైద్య, విద్యాసౌకర్యములు కలిగించవలెను

3వ సూత్రము:-ప్రస్తుత రాగువారికి కల్లులేని కల్లుసీసా 25 పైసలకు మాత్రమే విక్రయించుట డిపోనుండి దొరుకునట్లు చేయుట.

ఈ పైన పేర్కొన్న మూడు సూత్రములు అమలు జరుగుటకు మీ అభ్యర్థి నైన నేను, తీవ్రమైన కృషిచేస్తే విజయము సాధించగలనని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

ఇట్లు
మీ ప్రియమైన
వి. భీమరావు

ఈ గుర్తుకే మీ ఓటు
పోలింగ్ తేది 5-3-71

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాదు డివిజన్

నెం. 214/బి4/71 తేదీ: 1-3-1971

నోటిఫికేషన్

విషయము:- 1971-72 నకు సంవత్సర కంట్రాక్టులు. 1971-72 ఆర్థిక సంవత్సరానికి 1-4-1971 నుండి 31-3-1972వరకు దిగువ తెల్పబడిన హక్కులను పొందుటకు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సికింద్రాబాదుడివిజన్ శాఖాకు కొనుగోళ్ళను మరియు సరవరాలను చేయుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి ఆయా అంశములకు టెండరు ధరావతులను ప్రతిటెండరుతోపాటు జెల్లింది, అట్టి టెండర్లను 11-3-1971 తేదీ సా 3 గం॥లోగా అందజేయవలెను.

కాయితరూపాలు కంట్రాక్టు శాఖాకు టెండర్లు నాన్ ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్టుతో పాటు సెక్యూరిటీగా స్థిరాస్తి దస్తావేజులకూడా జతపరిచి పంపవలెను

సంవత్సర కంట్రాక్టు రూ 1000/-కు తక్కువైన విషయంలో. గెలుపొందిన టెండరుదారు 1-4-71 తేదీనుండి ఒకవారం రోజులలోగా మొత్తండబ్బును జెల్లించవలెను

ప్రతి టెండరు శాఖాకు వివరములు సికింద్రాబాదు, సర్దార్‌పటేల్ రోడులోని హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాదు డివిజన్ కార్యాలయంలో పని తీయు వేళలలో తెలుసు కొనవచ్చును

క్రమసంఖ్య	వివరములు	ధరావతు రూ.
1.	(1) కేంద్రప్రాంతము. సీతాఫలమండి, చిల్కలగూడ, లాలాగూడ మరియు బేగంపేటలలోని క్రొత్త, పాత ప్రాంతములలోని చెత్త, మలము, కుళేళములను తరలించుటకు బండితో పాటు ఎద్దును బండివడువుతానిని సరవరా చేయుట (ఎ) బండి పరిమాణము-42.5 మ. అ. (బి) బండి పరిమాణము-20.00 మ. అ (2) కంటాక్టరు తీసుకొనిపోవు హక్కుతోపాటు చెత్తకుండీల నుండి చెత్త తరలించుటకు బండ్లను సరవరాచేయుట. (ఎ) బండి పరిమాణము-42.5 మ. అ. (బి) బండి పరిమాణం-20.00 మ. అ	1,100-00
2.	(ఎ) కుక్కలబండి కొరకు బండివడువుతానితోపాటు రెండెద్దుల సరవరా చేయుట (బి) పిచ్చికుక్కలకొరకు రెండెద్దులతోపాటు బండి వడువుతానిని సరవరా చేయుట	500-00
3.	సికింద్రాబాదు, న్యూలోయిగూడలోని ఐ. క. హాస్పిటలుకు ఆహారము సరవరా చేయుట	200-00
4	శాలపేటలోని జెగర్ హోంకు దొడ్డు బియ్యం, కూరగాయలు మరియు ఎండువంట చెరుకు సరవరా చేయుట	1,000-00
5.	సికింద్రాబాదు కవాడిగూడలోని సిలేజి డిస్పోజల్ ప్లాంటు వద్ద చేతూర్చబడు చెత్తను కొనుకోలు చేయుటకు కంట్రాక్టు (1) లారీల ద్వారా (2) లారీలు మరియు ఎడ్లబండ్ల ద్వారా	1,000-00
6	దిగువ తెల్పిన వివరాల ప్రకారం చీపుర్లు మరియు చెత్త బుట్టలు సరవరా చేయుట (1) 36" పొడవుగల పొడా చీపుర్లు (2) 31" వృత్తము మరియు 9" లోతుగల చెత్తబుట్టలసరవరా (3) 31" పొడవుగల కొబ్బరి చీపుర్లు	100-00
7	మైదానపు అద్దె వసూలుచేయు హక్కును పొందుట (దిగువ పోటలో భాయిజారీ (ఎ) గ్రీన్ హోటల్ వెనుక మైదానం (బి) హిప్పాంగంజ్ మొండా (29 కొబ్బరి స్థాల్పు, 15 కిరాణా స్థాల్పు మినహా) (సి) మహంకాళి ఆలయంవద్ద వంటచెరుకు బండ్ల స్థాండు (డి) మనోహర్ టాకీసువద్ద భాకీసలం (ఇ) చిల్కలగూడ పేరేడ్‌పైనీ డిస్పెన్సరీ వద్ద గల ఖాళీ నలము (ఈఆఫీసులో ప్రదర్శించబడు ప్లాను ప్రకారం)	1,500-00
8	ఇస్లామియా హైస్కూలు వెనుక గల బండ్ల స్థాండులో మైదానపు అద్దె (భాయిజారీ) వసూలు చేయు హక్కును పొందుట	800-00
9	సికింద్రాబాదు, హిప్పాంగంజ్ మొండాలోగల మూడు సైకిల్ స్థాండుల నుండి ఫీజు వసూలుచేయు హక్కును పొందుట	600-00
10	సికింద్రాబాదు జనరల్ బజారులో సైకిల్ స్థాండు నుండి ఫీజు వసూలు చేయు హక్కును పొందుట	250-00
11	సికింద్రాబాదు డివిజన్ మున్సిపల్ ఆఫీసులో గల సైకిల్ స్థాండు నుండి ఫీజు వసూలు చేయు హక్కును పొందుట	200-00

సం॥ బి జయరాం
అడిషనల్ కమిషనర్
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సికింద్రాబాదు డివిజన్

ఆకాశవాణి

గురువారం
4-3-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.26 నుండి 7.45 వరకు
42.02 మీ (7140 కిలోసై)
ఉ॥ 8.00 నుండి 9.30 వరకు
ఉ॥ 9.45 నుండి సా॥ 5.15 వరకు
42.02 మీ (7140 కిలోసై)
62.50 మీ (4800కిలో సై)

సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు
ఉ॥ 6.00 వందేమాతరం మంగళ ధ్వని 6.10 భక్తరంజని 6.40 వార్తా గోష్ఠి నిలయవిద్వాంసులు 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత శిక్షణ (విజయవాడనుండిరిలే) 7.30 సంస్కృత పాఠం 7.45 సంకీర్తనం 8.00హిందీలో వార్తలు 8.15 అంగ్లములో వార్తలు 8.30 విజయబాటవలె 9.00 బాతావరణ సూచన,

ప్రజాసమితిని బలపరచాలని నలుగురు మాజీమేయర్ల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ప్రజా సమితి అభ్యర్థులకు వోటువేయాలని నలుగురు మాజీమేయర్లు కొంతమంది ప్రముఖ న్యాయవాదులు, ప్రజలకు నేడు విజ్ఞప్తి చేసారు.

మాజీ మేయర్లు శ్రీమతి ఖమ్మంపాటి దేవి శ్రీమతి ఖమ్మంపాటి నాయక్, శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ, శ్రీ ఎం ఎల్ శ్యామ్‌రావు సంయుక్తంగా విడుదలచేసిన ఒక ప్రకటనలో, వస్తున్న అర్థాంతర ఎన్నికలు తెలంగాణా ప్రజల అభిప్రాయ సేకరణ వంటిదనీ, ప్రజాసమితి అభ్యర్థులను గెలిపించి తమ ప్రత్యేక రాష్ట్ర వాంఛను వినిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ప్రజాసమితి విజయానికై తెలంగాణా ప్రజలు దీక్ష వహించాలని న్యాయవాదులు శ్రీయుతులు టి సి జెన్, శంకర్‌వరాడ్, శంకర్‌రావు బిలోలికర్, జగన్ మోహన్ రెడ్డి, జి వి నక్కేనా, ఓంకార్ వర్దాడ్ జగజీవన్ వర్దాడ్ జైస్వాల్ మువ్వాలాల్ జైస్వాల్, జయాబాల, సూర్యనారాయణ రెడ్డి షాబుద్దీన్, అనంతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ చంద్రరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేసారు.

ప్రజాసమితి అభ్యర్థులకు వోటులేసి ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు అవకాశం కల్పించమని శ్రీయుతులు గడ్డం మల్లయ్య యాదవ్ తులసీరాంయాదవ్ వెంకటేశ్వర రావు యాదవ్, హరినారాయణ యాదవ్ శ్రీమతులు నంగం లక్ష్మిబాయి యాదవ్, లలితారావు యాదవ్ వోటర్లకు విజ్ఞప్తి చేసారు.

నిజామాబాద్‌నుండి పోటీచేస్తున్న తెలంగాణా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎ. రాజేశ్వర రావు ప్రజాసమితి అభ్యర్థి శ్రీ అనంత రెడ్డికి అనుకూలంగా పోటి నుండి విరమించుకున్నందుకు ప్రజాసమితి వర్గాలవారు హర్షం ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితులను గమనించి, తెలంగాణా కాంగ్రెస్ అభ్యర్థులు పోటీనుండి విరమించుకొని ప్రజాసమితి అభ్యర్థుల విజయానికి తోడ్పడాలని టి పి ఎసికు చెందిన ఒక ప్రతినిధి విజ్ఞప్తి చేసారు.

రంగారావు అనుచరుల బృందంపై దాడి

సీతాఫల్‌మండి, వారాసిగూడ వెళ్ళుతున్న తన అనుచరుల బృందంపై నిన్న రాత్రి ప్రజాసమితి కార్యకర్తలు దాడి చేసినట్లు సికిందరాబాద్ నుండి పోటి చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వి వి రంగారావు నేడొక ప్రకటనలో ఆరోపించారు.

టాక్సీలో తీసుకువెళ్ళుతున్న పోస్టర్లను లాగుకొని వాటిని దగ్ధం చేసారని, టాక్సి డ్రైవర్‌ను తీవ్రంగా కొట్టారని ఆ ప్రకటనలో వివరించారు. సమయానికి పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కబరిచారని, తప్పుకార్యకర్తలు యథావిధిగా ఎన్నికల ప్రచారము కొనసాగిస్తున్నారని ప్రకటనలో పేర్కొన్నారు.

ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు ఇండింపి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేటు చూడాలని శ్రీ రంగారావు ప్రజాస్వామిక పక్షాలకు పోటి చేస్తున్న అభ్యర్థులకు విజ్ఞప్తి చేసారు

సి. రంగారావు ఖండన

వారాసిగూడ ప్రాంతంలో శ్రీ వి వి రంగారావు అనుచరులపై ప్రజాసమితి కార్యకర్తలు జరిపిన దాడిని ఖండిస్తూ నామాలగుండు సాంస్కృతిక సంఘానికి చెందిన శ్రీ సి రంగారావు ఒక ప్రకటన చేసారు

ఈ ఎన్నికలలో వోటర్లకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

* * *

సికిందరాబాద్ నుండి పోటిచేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి సమైక్యతావాది శ్రీ వి. వి. రంగారావుకు మద్దతునిస్తూ ఒక తీర్మానం ఆమోదించినట్టు చిక్కడపల్లి తెలుగు వోటర్ల సంఘానికి చెందిన శ్రీ డి. వెంకటేశ్వరరావు ఒక ప్రకటన చేసారు

శ్రీ రంగారావుకు వోటిచ్చి 4 కోట్ల తెలుగు ప్రజల సమైక్యతవల్ల తమ విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా ఆయన తెలుగు వోటర్లకు విజ్ఞప్తిచేసారు.

సికిందరాబాద్‌నుండి పోటిచేస్తున్న 16 మందిలో ముగ్గురు అభ్యర్థుల పేర్లు ఎన్నికల గుర్తులను వివరిస్తూ కేంద్రపట్టణానికి చెందిన విలింసి దివిజన్‌వారు వార్తా చిత్రం ప్రదర్శిస్తున్నారని, మిగతా 13 మంది అభ్యర్థుల పేరు, గుర్తులు చూపించనందున పై ముగ్గురు అభ్యర్థులకు అనవసరమైన ప్రాముఖ్యత ఇచ్చినట్టు అవుతుందని శ్రీ వెంకటేశ్వర రావు ఆరోపించారు.

ఈ విషయంలో తగు చర్యలు గైకొనవలసిందిగా ఆయన ఎన్నికల కమిషనర్‌కు విజ్ఞప్తి చేసారు.

* * *

సికిందరాబాద్ నుండి పోటి చేస్తున్న ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వి వి రంగారావుకు మద్దతునిస్తూ సిటిజన్స్ ఫోరం కన్వీనర్ శ్రీ కె. నరసింహారావు ఒక ప్రకటన చేసారు

సికిందరాబాదు నుండి పోటిచేస్తున్న ప్రత్యేక సమైక్యతావాది శ్రీ రంగారావుకు వోటు చెయవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

* * *

వరంగల్ అభ్యర్థుల విజ్ఞప్తి

వరంగల్:

తెలంగాణా ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియపరిచేందుకు ఈ అర్థాంతర ఎన్నికలు మహత్తర అవకాశాన్ని కలించాయనీ, 360 మంది మృతి చెందిన తర్వాతకూడా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం ఇంకా కొనసాగవలసి వస్తున్నదనీ. అందువల్ల తెలంగాణాలోని 9 జిల్లాలో గల 14 నియోజక వర్గాల నుండి పోటి చేస్తున్న ప్రజాసమితి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలుపొందించవలసినదని వరంగల్ అభ్యర్థులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

వరంగల్ నియోజకవర్గంలో 90 శాతం వోట్లు టి పి ఎస అభ్యర్థి శ్రీ ఎస్ బి గిరికి వేయాలని కూడా 26 మంది అభ్యర్థులు సంతకాలతో కూడుల లేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు

* * *

ఎస్. బి. గిరికి కార్మికుల మద్దతు

వరంగల్:

వరంగల్ నియోజక వర్గంనుండి పోటి చేస్తున్న టి పి ఎస్ అభ్యర్థి శ్రీ ఎస్. బి గిరికి మద్దతును తెలుపుతూ వరంగల్‌నగర మున్సిపల్ వర్కర్స్ సంఘంతోసహా వివిధ కార్మిక సంఘాలకు చెందిన 16 వేలమంది కార్మికులు. గత ఆదివారం ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపునకు కార్మిక నాయకులు శ్రీయుతులు జి రాధాకిషన్, సాయావతి కౌన్సిలర్ శ్రీ వీరస్వామి ప్రభృతులు నాయకత్వం వహించారు

కార్మిక నాయకుడు శ్రీ ఎస్ బి గిరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేంద్ర ప్రజాసమితి నాయకుడు శ్రీ టి గోవిందరెడ్డి విజ్ఞప్తి చేసారు. ఇతర పార్టీలకు వోటు చేయడంవల్ల ఆ వోటు సమైక్యతావాదుల లెక్కలోకి వెళ్ళదనీ అందువల్ల ప్రస్తుత పరిస్థితులలో తమ అభిమాన రాజకీయ పార్టీలేవీ రంగంలో ఉన్నప్పటికీ వాటిని గురించి ఆలోచించడం మానివేసి ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం టి పి ఎస్ అభ్యర్థి శ్రీ గిరికి వోటు చేయవలసినదని పలువురు వక్తలు విజ్ఞప్తి చేసారు.

మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ పి ఉమారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు.

* * *

జనసంఘ ప్రచారం

వరంగల్:

వరంగల్ నియోజక వర్గంలోని రాయపర్తి, నర్సింపేట నీరుకుళ్ళ, వరంగల్ ప్రాంతాలలో జనసంఘపు కార్యకర్తలు శ్రీ డి ఎస్ పి రెడ్డి వర్యిటాండారు

జనసంఘ్ అభ్యర్థి శ్రీ భండారు సదాశివరావును గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు ఉల్లిగడ్డ దామెరలో జరిగిన ఒక బహిరంగసభలో జనసంఘ నాయకురాలు శ్రీమతి పర్వతవర్ధిని ప్రసంగించారు.

* * *

వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

వరంగల్ నియోజక వర్గంనుండి పోటి చేస్తున్న అధికార కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. ఏర్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని నారాయణ తీవ్ర కృషిచేస్తున్నారు

నగరంలోనిగోదలనిండా శ్రీనందర్సన్ రెడ్డికి వోటు వేయాలనే ప్రాతలతో నింపి వేసినట్టు, కాంగ్రెస్ పోస్టర్లను ప్రజాసమితి కార్యకర్తలు చింపివేస్తున్నట్టు జిల్లాకాంగ్రెస్ కమిటి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

* * *

నిజామాబాద్‌లో జనసంఘ ప్రచారం

నిజామాబాద్:

నిజామాబాద్ నియోజక వర్గం నుండి పోటి చేస్తున్న జనసంఘ అభ్యర్థి వజాన కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారు.

* * *

మిర్యాలగూడెం:

అధికార కాంగ్రెస్ అభ్యర్థికోసం ప్రధానికి ముఖ్యమంత్రి మిర్యాలగూడెం వచ్చిన సందర్భంగా నల్లజెండాలు ప్రదర్శించిన విద్యార్థులపై లాఠీచార్జి జరుపడాన్ని విద్యార్థి నాయకులు శ్రీయుతులు కె జనార్దన్, ఇ.చంద్రయ్య ఒకసంయుక్త ప్రకటనలో విమర్శించారు

ప్రజాసమితి కార్యాలయంపై కిమ్మీనిస్తు, కాంగ్రెస్ కార్యకర్తలు దాడిజరిపి శాసనసభ్యుడు శ్రీ టి. కృష్ణారెడ్డిని కొట్టారనీ టొమ్మరబట్లు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డిపై దాడి చేసారనీ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ వి రమణాచారి విద్యార్థి వంటు కన్వీనర్ శ్రీ కె జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు

ఈ చర్యలవల్ల వారు నిరసన తెలియజేసారు

* * *

చెన్నూర్:

అదిలాబాద్ నియోజక వర్గం నుండి పోటి చేస్తున్న అధికార కాంగ్రెస్ అభ్యర్థి వజాన ఐటిపల చెన్నూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రేక్షకులు చెప్పులు వేసారు.

కాంగ్రెస్ నాయకుల రాకకు నిరసనగా ప్రజాసమితి కార్యకర్తలు నల్లజండాలు ప్రదర్శన జరిపారు

కాంగ్రెస్ నాయకులు ప్రజాసమితిని తూలనాడడం ప్రారంభించగానే వేదికపై చెప్పుల వర్షం కురిసింది. సభ ముగిసిన తర్వాత ఇండికి పోతున్న ప్రజాసమితి కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జీ జరిపిన పలితంగా ఇద్దరు వ్యక్తులకు గాయాలు తగిలాయి

* * *

బాకరలీకి ప్రజాసమితి కార్యకర్తల మద్దతు

నీతి నిజాయతీలు త్యాగం చరిత్రలోనే గాక సామర్థ్యంలో కూడా ఇతర అభ్యర్థుల కంటె మిన్నయైన శ్రీ బాకర్ అలీ మిర్జానే సికింద్రాబాద్ వోటర్లు ఎన్నుకోవాలనీ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి నిరుద్యోగులకు ఉపాధికల్పనకై బాకర్ అలీ రూపొందించిన పథకం అమలు కావాలంటే ఆయనను ఎన్నుకోవాలని మల్లేపల్లి ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అబ్బాస్ అలీ శ్రద్ధగల నాయకుడు యం. ఈశ్వరయ్య హాజరైన నాయకుడు కె రావు జారీచేసిన ప్రకటనలో అన్నారు.

* * *

భువనగిరిలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచారం

వెనుకబడిన జాతులవారు ఐక్యంగా పోరాడి సాధించుకుంటే ప్రత్యేక రాష్ట్రం లభిస్తుందనీ అటువంటి తెలంగాణాలోనే సామాన్య ప్రజలకు సంక్షేమం లభిస్తుందని నల్గొండ నియోజక వర్గం తెలంగాణా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెంకటేశ్వర రావు యాదవ్ భువనగిరి సభలో అన్నారు శ్రీ పరాల వెంకయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో శ్రీ గద్దం నరసింహ, శ్రీ మల్లేశం యాదవ్ మొదలగునాయకులు ప్రసంగించారు

* * *

లక్ష్మీనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్ నియోజక వర్గం నుండి పోటి చేస్తున్న అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె లక్ష్మీనారాయణను గెలిపించాలని కంటోన్మెంటు ప్రాంతంలో మాజీ మంత్రి శ్రీ అరిగెల రామస్వామి అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో జానన సభ్యులు శ్రీమతి వి. మంగమ్మ విజ్ఞప్తి చేసారు

శ్రీ కె లక్ష్మీనారాయణకు మద్దతు తెలుపుతూ శ్రీయుతులు ఎస్. ఆర్ వెంకటేశం, కొండల్ రెడ్డి అన్నం విశ్వనాథం విక్కెట్‌కు చెందిన శ్రీ పి నర్సింహా పేర్పురాకు చెందిన శ్రీ మారుతిరావు కాకాగూడాకు చెందిన శ్రీ పాండురంగం శ్రీయుతులు మహమ్మద్ హజ్ ఖాన్ జి.నారాయణ ఎస్.బి రాజలింగం మారెడ్‌పలికి చెందిన పి నర్సింహా, బూనరెడ్డిగూడకు చెందిన శ్రీ శంకరరావు లక్ష్మీనగరకు చెందిన శ్రీ యుతులు ఎమ్ ఆర్. మోహన్, కె జి. పోలయ్య డి నరసింహారావు.

* * *

హైదరాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేస్తున్న తెలంగాణాకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్.ఎ. అన్సారీని గెలిపించవలసినదని దార్కమాన్ ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ కె మహేంద్రనాథ్ విజ్ఞప్తి చేసారు

* * *

సికిందరాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేస్తున్న వజాసమితి అభ్యర్థి శ్రీ ఎమ్.ఎమ్.హాషీం ప్రకటనపై ఉత్సాహపాపీ ప్రజాసమితి కార్యకర్తలు తీర్మానించారు. ఈ సమావేశానికి తళ్లాజవన్ అధ్యక్షుడు శ్రీ వి రామస్వామి అధ్యక్షత వహించారు.

* * *

సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేస్తున్న విద్యార్థి నాయకుడు శ్రీ డి. గౌరిశంకర్‌కు మద్దతును ప్రకటిస్తూ సికిందరాబాద్ బి టి కి విద్యార్థి సమావేశంలో తీర్మానించారు ఈ సమావేశానికి శ్రీ విష్ణు అధ్యక్షత వహించారు.

* * *

సదాలక్ష్మి వివరణ

ఎన్నికల రంగంనుండి తాను విరమించుకున్నట్టు వచ్చిన వదంతులు అసత్యమని సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి పోటి చేస్తున్న తెలంగాణా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సదాలక్ష్మి వదంతులనూ కొట్టివేసారు.

ఇతరుల అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని తనకు వోటు చెయవలసిందిసి శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

* * *

ఆమోస్ ప్రకటన

తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థులు 14 మందిని ఎన్నిక చేయవలసిందని ఎస్ టి. టీ లీ నాయకుడు శ్రీ కె ఆర్ ఆమోస్ విజ్ఞప్తి చేసారు

ప్రజాసమితి అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటిచేసే అభ్యర్థి ఎవరూ గెలువకూడదని చిక్కడపల్లి విద్యార్థి సంఘం నాయకుడు శ్రీ జగన్నాథ్ నేడు సభలో ప్రత్యేకవాదులందరూ విచ్ఛేదాలను విస్మరించి టి పి ఎస్ అభ్యర్థి విజయంకోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు

ప్రజాసమితి అభ్యర్థుల గెలిపించాలని నగర వర్తకార సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేసారు.

బాంబులు వేసిన వారిపై సైనికుల కాల్పులలో ఇద్దరి మరణం

కలకత్తా, మార్చి 2 (యు ఎన్ ఐ)

24 పరగణాలలోని అశోక్ నగర్‌లో నిన్నరాత్రి బాంబు విసిరిన వ్యక్తులపై సైనికులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించారు బాంబు విసిరిన పలితంగా ముగ్గురు జవాను గాయపడారు.

అశోక్‌నగర్‌లో కాలినడకన గస్తీతిరుగుతున్న కొందరు సైనికులపై ఎవరో వ్యక్తులు బాంబులు వేసారు. జవానులు వెంటనే కాల్పులు జరిపగా ఒకరు మరణించారు. ఇతర వ్యక్తుల కోసం గాలింపుగా అందులో ఒకరు రెండవసారికాల్పులలో మరణించారు సైనికులు నాలుగు రౌండ్లు కాల్పులు చేసారు.

వివిధ జిల్లాలలో గతనెల మొదటి వారంనుండి సైన్యాన్ని నియమించినది. మొదలు ఇటువంటి సంఘటన జరగడం ఇదే మొదటి వర్యాయం

దార్జిలింగ్ జిల్లాలోని ఏడు సేవన్లకు సైన్యాన్ని తావల పెట్టారనే వదంతులను అధికార వర్గాలవారు ఖండించారు.

జానా జన్ దివిజనల్ హెడ్‌క్వార్టర్స్ వద్దసైన్యాన్ని ఉంచుతారనీ ఏ నియోజక వర్గంలో అవసరమైతే అక్కడికి సైన్యాన్ని పంపిస్తారని పైవారాలతరుతెలియజేసారు

చెరిగినా మళ్లీ రంగుతేలే ఇంకు

న్యూఢిల్లీ, మార్చి 2

వోటు చేయడానికి వచ్చిన అభ్యర్థి వేలుపై గుర్తుగా పెట్టిఇంకు చెదిరిపోతుందని అహమదాబాద్ నుండి వచ్చిన పిర్యాదుకు సమాధానమిస్తూ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి సేన్‌వర్మ ఆ ఇంకు చెరిగి పోదని, అకాలంగా ఒకే వ్యక్తి మళ్లీ వోటు వేస్తాడనేభయం అక్కర లేదని అన్నారు

ఇప్పుడు వాడుతున్న ఇంకును ఒక వేళకడిగేసి కనపడకుండాచేసినా అది పోయిన తర్వాత మళ్లీ రంగు తేలుతుందని శ్రీ వర్మ అన్నారు.

బ్రిటన్ నిర్ణయంపై మానవ హక్కుల సంఘం ఖండన

జెనీవా, మార్చి 2 (యు. ఎన్ ఐ)

దక్షిణాఫ్రికాకు ఇటీవల అయుధాల అమ్మకాన్ని నిరసిస్తూ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నిన్న ఒక తీర్మానాన్ని 26-0 వోట్ల తేడాతో ఆమోదించింది ఆరు దేశాలు తటస్థంగా ఉన్నాయి

క్రీడాభూమి

ట్రినిడాడ్‌తో పోటీలో ఇండియా 2 వికెట్లకు 259 పరుగులు

(ట్రినిడాడ్ మార్చి 2 (పిటిఐ)

ట్రినిడాడ్ జట్టుకు భారతజట్టుకు ఇక్కడ నిన్న ప్రారంభమైన నాలుగు రోజుల క్రికెట్ పోటీలో నిన్నసాయంత్రం ఆట ఆపు చేసే సమయానికి భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 259 పరుగులు చేసింది

భారతజట్టు సెయింట్ కిట్స్‌నుండి ఇక్కడకు రావడంలో ఆలస్యమైనందున ఆట ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది

భారతజట్టు ఈ 259 పరుగులను 270 నిముషాలలోనే సాధించింది.

బ్యాటింగ్‌కు వెళ్ళిన నలుగురు భారత బ్యాట్స్‌మన్ వెస్టిండీస్ బౌలర్లను సునాయాసంగా ఎదిరించారు రనవుట్ అయిన సలీమ్‌దురాని వరుసగెత్తడంలో జాగ్రత్తగా ఉండుంటే భారత జట్టు ఒక వికెటు మాత్రమే కోల్పోయి ఉండేది

భారత జట్టు వర్యటనలో ఇంతవరకు పాల్గొన్న వతి పోటీలోను విఫలమవుతూ వచ్చిన అశోక్ మన్‌కడ్ ఈ పోటీలో 79 పరుగులు చేసారు

సునీల్ గవాస్కర్ 119 పరుగులుచేసి అవుట్ కాలేదు దురాని 48 పరుగులు చేసారు. సర్దేశాయ్ నాటౌట్ 9 ఎక్స్‌టాలు 9 మొత్తం రెండు వికెట్లకు 259 పరుగులు

వికెట్ల పతనం: 1-155, 2-240

ట్రినిడాడ్ బౌలింగ్:

బాలలోమయో :	11-0-39-0
జాలీన్	17-3-52-0
ఇషాన్ అలీ :	19-1-78-1
వోరిగా :	28-8-52-0
రేవిక్ :	13-2-34-0

బెదిరింపులకు లొంగవద్దని వోటరుకు ప్రధాని విజ్ఞప్తి

భువనేశ్వర్, మార్చి 2 (పిటిఐ)

దేశంలో నేడు జరుగుతున్న అర్థాంతర ఎన్నికలలో అధిక సంఖ్యలో తమ వోటు హక్కును వినియోగించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేద వర్గాలు. హరిజన, గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేసారు

శ్రీమతి గాంధీ కోరాపుట్ జిల్లాలోని రాయగడ్ ఉటు జిల్లాలోని చౌద్వార్‌లో నిన్న జరిగిన ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతూ పెద్దలంగా విజ్ఞప్తి చేసారు.

పేదవర్గాలు తమవోటుహక్కును సరిగా వినియోగించుకోకుండా దేశంలో కొన్ని శక్తులు ఒత్తిడి తెస్తున్నాయని ఈ విషయంలో ప్రజలంతా జాగ్రత్తలు. వియాలకు లొంగకుండా తమకు ఇష్టమైనవ్యక్తులకు వోటు చేయాలని ఆమె సూచించారు

గతంలో రాజులు, మహారాజులు తమ ప్రజల అభివృద్ధికోసం కృషి చేయనందున ఆ ప్రాంతాలన్నీ వెనుకబడి ఉన్నాయని అయితే దేశంలోని ప్రజలంతా సమిష్టిగా కృషి చేస్తే దేశంలో దారిద్ర్యం వెనుకబడిన తనం పిగిలి ఉండరదనిఆమె అభిప్రాయం వెల్లడించారు.

గతంలో. స్వాతంత్ర్య సముపార్జన కొనసాగే జాతీయ ఉద్యమాన్ని లేవదీసామనీ అయితే నేడు సమాజ నిర్మాణం కోసమై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రధాని అన్నారు.

బడుగు వర్గాల అభివృద్ధికోసం. సోషలిజాన్ని వ్యతిరేకించారు. ధనికసామంతులు అధికార కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్నికల్లో పోటి చేస్తున్నారని ఈ విషయంలో ప్రజలు జాగరూకులై మెలగాలని ఆమె విజ్ఞప్తి చేసారు

ప్రస్తుతం ధనికస్వామ్యులనుండి పేద వర్గాల దిక్కు తనదృష్టి సారించినది. బ్యాంకుల జాతీయకరణ తదితర అభ్యుదయ చర్యలు ఇందుకు నిదర్శనమని శ్రీమతిగాంధీ వివరించారు

ప్రజల అవసరాలేమిటో వారి బాధలేమిటో వాటిని పరిష్కరించుకొని ప్రతిపక్ష కాంగ్రెసు తదితర పార్టీలను ఓడించాలని అధికార కాంగ్రెస్ అభ్యర్థులకు వోటుచేయాలని ఆమె ప్రజలను కోరారు

తమపార్టి అధికారోత్పత్తికి కృషిచేయదమేకాకుండా ఉత్పత్తిని పేదవర్గాలకు పంచేట్టు చూస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకత్వానగల నాలుగు పార్టీల ఐక్యసంఘటనకు ఒక కచ్చితమైన ప్రణాళిక లేదని. కేవలం తమ పార్టీని విమర్శించడం తప్పితే ఆ పార్టీలకు వేరేవనిలేదని ఆమె ఆరోపించారు

కేంద్ర సహాయమంత్రి శ్రీమతి నందిని శతపథి ప్రధాని పేటఉన్నారు.

తమిళనాడు మంత్రి కారు ఘెరావ్

మధురై మార్చి 2 (పి.టి ఐ)

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు తన కారును ఘెరావ్‌చేసి రాళ్లు విసిరిన సంఘటనలో తన వేలికి దెబ్బ తగిలినట్టు వ్యవసాయ మంత్రి శ్రీమతి సత్యవాణి ముతు వెల్లడించారు.

శ్రీమతి సత్యవాణిముత్తు తన నియోజకవర్గమైన పెరంబూర్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తుండగా ఈ సంఘటన జరిగింది

అభ్యర్థిగా తాను తననియోజకవర్గంలో తిరిగేటందుకు తనకు హక్కు ఉన్నదని ఎంతగా చెప్పినప్పటికీ ప్రతిపక్ష కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు పోనివ్వలేదనిఆమె వివరించారు

తమ పార్టికిచెందిన కార్యకర్తలనుండి డి.ఎమ్.కె వర్గాలకు కాంగ్రెస్ కార్యకర్తలు గుండెలేనుకున్నప్పటికీ కూడా ఆమె తెలియజేశారు.

తన నియోజకవర్గంలో పర్యటిస్తుండగా రోడ్డునిండా రాళ్ళు పోడాసీసాలు కనిపించాయని ఆమె తెలియజేసారు. ఒక మంత్రికి ఇట్టి అమర్యాద జరిగినప్పుడు కార్యకర్తల మాటేమిటి" అని ఆమె ప్రశ్నించారు

ట్రాంబే ఎరువుల కర్మాగారంలో లక్ష్యాన్నిమించి ఉత్పత్తి

బొంబాయి మార్చి 2

ట్రాంబేలోని ఎరువుల కార్పొరేషన్‌వారి ఫ్యాక్టరీ నిర్ణీత ఉత్పత్తిని అధిగమించినదనీ అంటే దీనిఉత్పత్తి లక్ష్యం లక్షా 18 వేల టన్నులకాగా లక్షా 19వేల టన్నుల ఎరువు ఉత్పత్తిచేసినది.

ఢిల్లీ ఎన్నికలు నిలిపివేయాలన్న దరఖాస్తు హైకోర్టులో త్రోసివేత

న్యూఢిల్లీ మార్చి 2 (యు ఎన్ ఐ)

దక్షిణఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలోఎన్నికలను నిలిపివేయవలసినదిగా ఎన్నికల ప్రధానాధికారిని ఆదేశించాలని మాజీమంత్రి రిజ్ జారీచేయాలని కోరుతూ శ్రీ మధురామ్ సుబ్బారావు పెటుకున్న రిట్ దరఖాస్తును ఢిల్లీ హైకోర్టు నేడు తోసివేసినది

శ్రీ సుబ్బారావు ఆ నియోజక వర్గం నుండి పోటి చేయదలచారు కాని వోటర్ జాబితాలో ఎక్కడా ఆయన పేరు లేనందున ఆయన నామినేషన్‌ను ఎన్నికల అధికారి తోసివేశారు తన నామినేషన్ పత్రాన్ని తోసివేయడం అక్రమమని సుబ్బారావు వాదం.

నవంబరు 14వ తేదీనాడు తాను ఎన్నికల కమిషన్‌కు తన పేరు వోటర్ల జాబితాలో చెర్చాలని దరఖాస్తు పెటుకున్నానని దరఖాస్తుదారు చెప్పిన వివరాన్ని ఎన్నికల అధికారులు సరియైనది కాదన్నారు గనుక న్యాయమూర్తులు అంధ్రీ తాలూకా దరఖాస్తును త్రోసివేశారు

అధికార కాంగ్రెస్‌పై ఢిల్లీ జనసంఘ్ నాయకుని ఆరోపణ

న్యూఢిల్లీ మార్చి 2 (యు.ఎన్.ఐ)

తిలక్‌నగర్‌లో మొన్న ఒక బహిరంగ సభపై అధికార కాంగ్రెసు కార్యకర్తలు దాడిచేసిన పలితంగా 40 మంది జనసంఘ కార్యకర్తలు గాయపడారు

జనసంఘం ఏర్పాటు చేసిన బహిరంగ సభలన్నింటిపైన అధికార కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తున్నారని శ్రీ మల్హోత్రా ఒక ప్రకటనలో ఆరోపించారు.

Prabhat

నేడు ఒక్క ఆట ఉదయం 11-30
3. మరియు 4 మార్చి 1971

"లఖాధికారి"

తాళ్ళ ఎన్ ఎల్ రామారావు కృష్ణకుమారి. గుమ్మడి. రాజబాబు, ఎన్. వరలక్ష్మి ముక్కామల.

రెట్టుదు: 0-60,0-75,1-00,1-50,2-00

దక్షిణ మధ్య రైల్వే

వేలం ప్రకటన

సికింద్రాబాదు స్టేషనులోగల అన్‌క్లెయిమ్డు, అన్‌డెలివర్డు పార్సిల్స్ అదివారం 14-3-71 తేదీన ఉదయం 10 గం. బహిరంగ వేలంలో విక్రయించబడగలవని ఈ దిగువ సంతకము చేసినవారు ఇందు మూలముగా తెలియ పరుస్తున్నారు

వేలం వేయబడు వస్తువులను వేలం తేదీకి రెండు రోజులు ముందుగా వనివేయు వేళలలో సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో పరిశీలించుకొనవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్

సికింద్రాబాద్

PUB-446/70-71

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైదరాబాద్

డిపార్టుమెంటల్ పరీక్షలు : మే 1971

దిగువ పేర్కొనబడిన డిపార్టుమెంటల్ పరీక్షలకు నవంబర్ 1970లో పాలించిన ఇంటర్వ్యూలకు ఫలితాలు ప్రకటించబడినవి అభ్యర్థులు మే 1971లో జరుగబోవు అట్టి పరీక్షలలో తిరిగి పాల్గొనుటకు ఆయా జిల్లా ట్రెజరీ ఆఫీసరుకుగాని మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీసు నుండి నిర్దేశించబడిన దరఖాస్తు ఫారములను పొంది దిగువ తెల్పిన విధముగా పూర్తిచేసి 10-3-1971 తేదీలోగా సమర్పించవచ్చును.

1 రెవెన్యూ పరీక్ష పార్టు-1 — భద్రాచలం, ఏలూరు, గుంటూరు, మచిలీపట్నం, మహబూబ్‌నగర్, నాగార్జున సాగర్‌డామ్, నల్లగొండ, నెల్లూరు, నిర్మల్, నిజామాబాదు, విశాఖపట్నం మరియు వరంగల్ కేంద్రాలు మాత్రమే)

2 సబార్డినేటు ఆఫీసర్లకు అకౌంటు పరీక్ష పార్టు-2 :—(కాకినాడ కరీంనగర్, కర్నూలు, మచిలీపట్నం, మహబూబ్ నగర్, నాగార్జునసాగర్‌డామ్, నల్లగొండ, నెల్లూరు, నిర్మల్, నిజామాబాదు, సంగారెడ్డి, శ్రీకాకుళం మరియు వరంగల్ కేంద్రాలు మాత్రమే)

3. లోకల్‌ఫండు ఆడిట్ డిపార్టుమెంటు పరీక్ష-వన్ను పేపర్-లోకల్ అక్సు అండ్ రూల్సు

4 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అక

ఐక్యఅరబ్ రిపబ్లిక్ శాంతి ప్రతిపాదనలకు ఇజ్రాయెల్ నిరాకరణ

కైరో మార్చి 2 (రాయిటర్)

ఐక్యరాజ్య సమితి మధ్యప్రాచ్య ప్రత్యేక రాయబారి ప్రతినిధి జారింగ్ ఇజ్రాయెల్‌కు చేసిన ప్రతిపాదనలపై లభించిన సమాధానం ఆమోదయోగ్యంగాలేదని నాలుగు అగ్రరాజ్యాలు భావిస్తున్నట్టు మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలుపుతున్నది

అరబ్ దేశాలతోఉన్న వివాదాన్ని సమర్థంగా పరిష్కరించుకొనే దోరణిని ఇజ్రాయెల్ కనబరచడంలేదని కైరో నాలుగు అగ్రరాజ్యాలు. డాక్టర్ జారింగ్ తెలియచేసినట్లు ఈ వార్తనంతా మూసివేసి ఉంచారు.

టెల్‌అవివ్ జారింగ్‌కు ఇచ్చిన సమాధానంలో 1967లో అరబ్‌రోజులపాటు జరిగిన యుద్ధానికిముందున్న స్థానాలకు తమ సైన్యాలను ఉపసంహరించుకొనడం వలన లేదని స్పష్టం చేసింది. శాంతి యుతంగా ఒప్పందాన్ని కుదుర్చుకొని స్వీయరక్షణకు అనుగుణంగాఉండే సృష్టమైన సరిహద్దులను ఏర్పరచుకొనడం ద్వారా ప్రస్తుత యుద్ధవిరమణ శేజినుండి తన సైన్యాలను ఉపసంహరించుకుంటానని ఇజ్రాయెల్ తెలియచేసినదని ఈజిప్టు వార్తాసంస్థ తెలుపుతున్నది

ఇజ్రాయెల్ ఇంకా సామరస్యమైన విధానాన్ని అవలంబించేలా తాము వత్తిడి చేయుతామని అమెరికావిదేశాంగమంత్రి విలియం రోజర్స్ ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు తెలియచేసినట్లు అధికారవర్గాలద్వారా తెలుసున్నది

ఇక్కడి స్వీడిష్‌దౌత్యకార్యాలయంలో అమెరికాకు ప్రాతినిధ్యం వహించుతున్న దోయల్ బర్డెక్ ద్వారా అమెరికా విదేశాంగ మంత్రి మహ్మద్ రయాదీకు విలియం రోజర్స్ ఒక సందేశాన్ని పంపారు అందులో ఇజ్రాయెల్ సమాధానంపైకోరుకు సంతృప్తిగా లేకపోవడంపై తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

ఈజిప్టు ప్రతిపాదనలు

అథెన్స్ అజాబా:-

ఇజ్రాయెల్ తాను ఆక్రమించుకున్న సినాయ్ ఎడారి, గాజా విభాగంనుండి ఉపసంహరించుకొనే వత్తిడులో ఇజ్రాయెల్‌ను నిర్దిష్ట సరిహద్దులతో గుర్తించడానికి సూయెజ్ కాలువప్రాంతం ఆకాశ సీదుగాళాలను దాని నౌకలు రాకపోకలకు అనుమతించడానికి తమకు ఎటి అభ్యంతరం ఉండబోదని ఐక్య అరబ్ రిపబ్లిక్ నిన్న ప్రకటించింది.

ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశవ్యవహారాల ఉప కార్యదర్శి అల్హాగోమర్ ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ ప్రతిపాదనలను వెల్లడి చేశారు కైరోలో అధికార వర్గాలువెల్లడిచేసినట్టు ఇజ్రాయెల్‌తో ఐక్యఅరబ్ రిపబ్లిక్ కాంటాక్టు పద్ధతిపై శాంతి ఒప్పందాన్ని చేసుకొనదలుస్తున్నదని గొమార్ తెలుపలేదు

అమెరికాతో పొదుపులు లేవని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ప్రకటన

జరూసలమ్:

సమితి మధ్యవర్తి డాక్టర్ గున్నార్ జారింగ్ ప్రతిపాదనలపై తమ ప్రభుత్వం ఇచ్చిన సమాధానం అమెరికాకు సంతృప్తి కరంగా ఉంచకపోవచ్చని అంగీకరించాడు అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలను సరఫరా చేయడం ఆపివేయవచ్చని ఇజ్రాయెల్ ఆపుదేసుకొనదలుస్తుందన్నది సమితిలోని జోర్డాన్ ప్రతినిధి మహ్మద్ ఎల్‌ఫర్రా విమర్శించారు ఈ సందర్భంగా ఆయన సమితి ప్రధానకార్యదర్శికిఆక్షేపణతెలిపారు. ఇజ్రాయెల్ తాను ఆక్రమించుకున్న భూభాగంనుండి సైన్యాలను మూడవ దశగా వెళ్లగొట్టుతున్నదని వారిభూములను స్వాధీనం చేసుకుంటున్నదని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకోవాలని ఈ అంశాన్ని మానవహక్కుల కమిషన్ సమితి ప్రత్యేక కమిటికి నివేదించాలని జోర్డాన్ ప్రతినిధి కోరారు.

లెబనాన్, సౌదీ అరేబియా అభిప్రాయం

జెడా (సౌదీ అరేబియా):

అరబ్ దేశాలపై ఇజ్రాయెల్ జరిపిన దుర్రాక్రమణ పరిణామాలను నిర్మూలించనిదే మధ్య ప్రాచ్యంలో శాంతి సాధన సాధ్యం కాదని లెబనాన్ సౌదీ అరేబియాలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి

సౌదీ అరేబియాలో లెబనాన్ విదేశాంగ మంత్రి బిలీల్ అబుహమద్ పర్యటించిన సందర్భంగా సంయుక్త ప్రకటనను విడుదల చేశారు.

తేరళ అకౌంటెంట్ జనరల్ ఆఫీసు సిబ్బంది బైఠాయింపు సమ్మె

బ్రిజేంద్రం మార్చి 2 (యు ఎన్ ఐ)

తమ సహచరుడిని పోలీసులు అరెస్టు చేయడంవల్ల నిరసనగా ఇక్కడ అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి చెందిన సుమారు 1600మంది ఉద్యోగులు నేటి ఉదయంనుండి బైఠాయింపు సమ్మె జరుపుతున్నారు

ఉద్యోగుల ప్రతినిధివర్గంముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుత మీనన్‌ను కలుసుకొనగా ఈ విషయాన్ని పరిశీలిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు

గత సెప్టెంబరులో కొందరు అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగిని అతని భార్యమరిదిని హత్య చేసిన కేసుతో సంబంధం ఉన్నందున పోలీసులు అతని కోసం వెదుకుతున్నారని అయితే ఇతడు పోలీసు కనడిలో లేడని శ్రీ మీనన్ తరువాత పత్రికా విలేకరులతో అన్నారు

సిక్కిం విధానాలపట్ల మరో ప్రపంచ యుద్ధ ప్రమాదం

కంబోడియా మాజీఅధ్యక్షుడు సిహనౌక్ హెచ్చరిక

హాంకాంగ్ మార్చి 2 (రాయిటర్)

ఇండో చైనాలో అమెరికా చర్యలు మరో ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు అని కంబోడియా మాజీ అధ్యక్షుడు ప్రిన్స్ నరోత్తమ్ సిహనౌక్ హెచ్చరించారు

అమెరికా ఏషియాలోనా చైనా చేతులు ముడుచుకుని పుండుకోంటుందమకోరదని ఆయన అన్నారు

మరో ప్రపంచయుద్ధ ప్రమాదంఉన్నదనీ అన్నిదేశాల సన్నద్ధమైఉండాలనీ చైనా అధ్యక్షుడు మావోత్సేతుంగ్ అన్నట్టు ప్రిన్స్ సిహనౌక్ ఈసందర్భంలో ఉదహరించారు

నానకింగ్‌లో నిన్నజరిగిన ఒకసభలో ఆయన పైవిధంగా అన్నారు

"కంబోడియాపై దాడిచేసి, లావోస్‌కు కూడా విస్తరించాలనుకుంటే ఇప్పుడు దెబ్బకొడితే ఎయిర్ఫోర్సు రిపబ్లిక్‌పై కూడా దుర్రాక్రమణ జరిగినట్లేనని ప్రిన్స్ నరోత్తమ్ దుర్రాక్రమణదోరణిని తన పాగిస్తున్న మానవ మారణ హోమాన్ని చైనా నిరోధించగలదని సిహనౌక్ అన్నారు

తాడిహత్నూరులో గిరిజన జాతర

(ఆంధ్రభూమి విలేకరి)

ఉట్నూరు మార్చి 2

ఉట్నూరుకు 20 కిలోమీటర్ల దూరాన ఉన్న తాడిహత్నూరు గ్రామంలో ఇటీవల 6 రోజులపాటు గిరిజన జాతర జరిగింది.

గ్రామ పంచాయతి సమితివారు అభివృద్ధి కార్యక్రమాలను తెలిపే ప్రదర్శన, విలువ ప్రదర్శన అటల పోటీలు ఏర్పాటు చేసారు.

ఈ సందర్భంగా ఉట్నూరు సమితికి చెందిన పశుపోషణ విభాగంవారు పశు ప్రదర్శన ఏర్పాటు చేసారు.

ఈ జాతర కార్యక్రమాలలో దాదాపు 16 వేల మంది యాత్రికులు పాల్గొన్నారు.

కందికల్‌గేట్‌లో భావోద్వేగాయ సంఘం

హైదరాబాద్, మార్చి 2

కందికల్‌గేట్ ప్రాంతంలోని భావోద్వేగ సంఘం కార్యవర్గ ఎన్నికలు ఇటీవల శ్రీ ఎమ్. వాగన్న అధ్యక్షుడిగా ఎన్నికయినారు. ఈ కిందివారు ఎన్నికైనారు.

సలహాదారులు: శ్రీయుతులు ఆర్ సందియ్య, ఎన్ బిలుకయ్య, పి నర్సింహ ఎమ్ లింగయ్య, కె బాలయ్య, పి బాలయ్య, ఆర్. రాజయ్య.

అధ్యక్షుడు: శ్రీ పి ఎస్. జంగయ్య

ఉపాధ్యక్షుడు: శ్రీ ఎమ్ రాములు ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్ దానయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ కె సుత్కయ్య సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎమ్. బాలరాజ్ కోశాధికారి: శ్రీ డి ఎల్ రెడ్డి, సహాయ కోశాధికారి: శ్రీ ఆర్ ఎలమయ్య, సాంఘిక కార్యదర్శులు: శ్రీ వి. యాదయ్య, శ్రీ సత్యవతి, శ్రీ ఎస్ బంబంత్. మరి పదిమంది సభ్యులు.

కారు ప్రమాదంలో పట్టుపడిన కాపుసారా

హైదరాబాద్ మార్చి 2

నిన్న సాయంత్రం రవీంద్రభారతి వద్ద జరిగిన ఒకకారు ప్రమాదంవందలీటర్ల దొంగసారా పోలీసుల స్వాధీనం కావడానికి తోడ్పడినది. వలుగురు వ్యక్తులు ఒక కారులో వేగంగా వెడుతుండగా కారు రవీంద్రభారతి సమీపంలో ఒక ఆర్. టి సి బస్సును ఢీకొన్నది

అదృష్టవశాత్తు, ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు కారుకుకూడా పెద్దగానష్టం జరుగలేదు.

ప్రమాదం జరిగిన కొద్ది క్షణాలలో అక్కడ జనం చేరడంతో కారులోని నలుగురు వ్యక్తులూ ఎటో తప్పించుకు పోయారు. అక్కడ చేరిన జనం పోలీసులను పిలుచుకువచ్చారు. కారులోఉన్న ఆరు హెటారు టూ బులో దొంగ సారాను కారును పోలీసులు స్వాధీనపరచుకుని దర్యాప్తు ప్రారంభించారు.

మల్లేపల్లిలో సాంస్కృతిక సంఘం ఆవిర్భావం

హైదరాబాద్, మార్చి 2

మల్లేపల్లిలో జంటనగరాలపౌర్వకు చెందిన జంట నగరాల సాంస్కృతిక సంఘం సర్వసభ్య సమావేశం గత ఆదివారం నాడు శ్రీ కాటం యాదయ్యగౌడ్ అధ్యక్షతన జరిగింది

జంటనగరాల సాంస్కృతిక సంఘం వైస్‌చైర్మన్ శ్రీ సయ్యద్ జియా ఉద్దీన్ అహ్మద్ మహారీ పర్యవేక్షణ కార్యదర్శి మహమ్మద్ అలీ సిద్దిఖీ ముఖ్య అతిథులుగా విచ్చేసారు.

సాంస్కృతిక సంఘానికి రెండవ వార్షిక సమావేశంలో ఎన్నికలు జరిపి ఈ కింది వారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ ఎమ్ డి మజహర్

ఉపాధ్యక్షుడు: శ్రీ నజీమ్, ప్రధాన కార్యదర్శి శ్రీ మహ్మద్ ఆరీఫ్, అర్థసైక్రటరీ: శ్రీ మహ్మద్ నిజాముద్దీన్, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎస్. ఎ నజీమ్ కోశాధికారి: శ్రీ రఫీక్

సంఘం కార్యాలయ ఏర్పాటు జరిపిన యువకులను అభినందిస్తూ ఈ నెల 18వ తేదీన గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన "మజారక్ సంగమ్‌నైట్" కార్యక్రమం విజయవంతం తోడ్పడాలని వైస్‌చైర్మన్ శ్రీ సయ్యద్ అహ్మద్ మెహారీ ప్రధాన కార్యదర్శి శ్రీ మహ్మద్ అలీసిద్దిఖీ తమ ప్రసంగాలలో కోరారు

ఇదేవిధంగా సంఘాలను త్వరలోనే ముఖ్య పట్టణాలలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నట్టు వారు తెలియచేసారు.

కార్యదర్శి శ్రీ మహ్మద్ ఆరీఫ్ వందన సమర్పణ చేసారు.

కరీంనగర్ వద్ద బస్సు ప్రమాదంలో 15 మందికి గాయాలు

హైదరాబాద్ మార్చి 2 (యు ఎన్ ఐ.)

పెళ్ళివారు ప్రయాణం చేస్తున్న ఒక లంబాడీబస్సు గత ఆదివారంనాడు కరీంనగర్ హనుమకొండ రోడ్డుపై ఒక చెరువు కట్టపై లోతైన వడినందువల్ల పది పైనుమంది గాయపడ్డారు

గాయపడిన వారిని వైద్య చికిత్సకు కరీంనగర్ ఆస్పత్రిలో చేర్చారు.

రాబోయే లోక్‌సభలో కనిపించని ప్రముఖులు

న్యూఢిల్లీ మార్చి 2 (యు.ఎన్.ఐ)

ఐదవ లోక్‌సభ ఉనికి ఉత్తరార్థంలో సమావేశమైనప్పుడు ఇదివరకు లోక్‌సభ సభ్యులుగా ఉన్న కొందరు ప్రముఖులు కనిపించరు.

దీనికి కారణాలు రకరకాలుగాఉన్నాయి రద్దయిన లోక్‌సభలోని 520 మంది సభ్యులలో 126 మంది ఈసారి పోటీ చేయడం లేదు. గంభీరోపన్యాసకుడైన నాథ్‌పాయ్‌ని ఎన్నికలకు కొన్ని రోజుల ముందు మృత్యువు కబళించినది అనారోగ్యం మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ డాంగేను పోటీలో లేకుండా చేసినది

కొందరిని పార్టీ పెత్తందార్లు కత్తరించారు లేదు. అదార్శ కృషలానీ కూడా పోటీ చేయడం లేదు ఆయన ప్రతిసారి ఉప ఎన్నికలలో గెలిచి సభలో ప్రవేశిస్తూ వచ్చారు.

1952 నుండి లోక్‌సభలో ఉంటూ వచ్చిన శ్రీ సత్యనారాయణ సిన్హా మధ్య ప్రదేశ్ గవర్నర్‌గా నియుక్తులైనారు గనుక ఆయనా సభలో ఉండరు విద్యాశాఖ సహాయ మంత్రి తక్కెడర్నవ్ పోటీచేయడం లేదు.

సంయుక్త సోషలిస్టు పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి కూడా ఎన్నికల రంగంలో లేదు

దివిత మున్నేటిరకజగం నాయకుడు అంబికాగన్ శాస్త్రి విధానసభకు పోటీ చేస్తున్నారు

ఒకప్పుడు ఢిల్లీకి తిరుగులేని నాయకుడుగా పరిగణించబడిన బ్రహ్మ ప్రకాశ్ తమ బెటర్ ఢిల్లీ నియోజక వర్గం నుండి కార్యను పోటీకి పెట్టారు

పోటీలో లేని ఇతర ప్రముఖులలో శ్రీ యుతులు పి కె. థానుపిళ్ళై నాయర్ (కమ్యూ), నారాయణ దండేకర్ (స్వ). ఆర్. కె బిర్లా (స్వ). ఆర్ ఉమానాథ్ (మార్క్సిస్టు). ఎన్. సి. చటర్జీ (ఇం), ఆనందనారాయణ్ ముల్లా (ఇం).

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఎన్నిక చెల్లదని సుప్రీం కోర్టులో దరఖాస్తు పెట్టి పేరు పొందిన అబ్దుల్ గనీఢార్ కూడా కొత్త సభలో కనిపించరాదు. ఢార్ తమ సేవన్ పేరాడు. కాని తర్వాత విరమించుకున్నారు.

అధికార యంత్రాంగం దుర్వినియోగం కేసులో అపీలు దాఖలు

న్యూఢిల్లీ మార్చి 2 (పి టి ఐ)

ఆదివారం కాంగ్రెస్‌వారు పశ్చిమ బెంగాల్‌ను ఎన్నికలకోసం కాపుకోకుండా నిరోధించాలని కోరుతూ ఐదు ప్రతిపక్ష పార్టీలవారు వేరు సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధీ మరి ఆరుగురికి వ్యతిరేకంగా నిషేధపు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ పెట్టుకున్న రిట్ పిటిషనును ఢిల్లీ హైకోర్టు కొట్టివేసినందున ఈ అపీలు అవసరమైనది.

ఈ అపీలుకు అత్యవసరంగా విచారణ జరిపి తీర్పు చెప్పాలన్న సర్వోన్నతధారుల అర్జిని కోర్టు తిరస్కరించినది ఎన్నికలు ఇదివరకే ప్రారంభమైనాయి పోలింగ్ త్వరలో పూర్తయిపోతుంది అని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం సికిరి అన్నారు అందుచేత ఈ అపీలును వెంటనే విని పరిష్కరించవలసినఅవసరం లేదని అన్నారు.

ఈ అపీలు పై విచారణ మామూలు ప్రకారం జరుగుతుంది.

లావోస్ పరిస్థితిపట్ల పోలెండ్, ఇండియాల అనాసక్తి

కెనడా విదేశాంగమంత్రి విమర్శ

ఒటావా మార్చి 2 (ఏ పి)

ఇండో చైనాలో పరిస్థితుల సమీక్ష అజమాయిషీకై నియమించిన అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌లో సభ్యులైన భారతీ పోలిస్ ప్రతినిధులు ఆదరణ రాహిత్య అనాసక్తి వల్ల ఈ కమిషన్ వ్యవహారం ఒక పార్శ్వవలితయాకైనదని కెనడా విదేశాంగ మంత్రి మిచ్చెల్ షార్ప్ అన్నారు

వియత్నామ్, కాంబోడియా, లావోస్‌లలో పరిస్థితుల అజమాయిషీకై 1954లో జెనీవా సమావేశంలో జరిగిన ఒప్పందం మేరకు ఏర్పడిన ఈ సంఘంలో ఇండియా పోలెండ్‌లతో బాటు కెనడాకు కూడా సభ్యత్వం ఉన్నది.

లావోస్‌లో దక్షిణ వియత్నామ్ అమెరికా సేనల దుర్రాక్రమణ గురించి ఈ కమిషన్ సమావేశం ఏర్పాటు చేయడంలో విఫలం కావడానికి ఇండియా పోలెండ్ దేశాలఅనాసక్తి ఆదరణరాహిత్యకారణమని ఆయన అన్నారు.

132 సంవత్సరాల క్రిందట భారతదేశ చరిత్ర అంధకార బంధురంగా వున్నసమయంలో జన్మించి 65 సంవత్సరాల జీవిత కాలంలో ఉత్తమమైన భాగమంతా, దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో పారిశ్రామికాభివృద్ధి, తన కాళ్ళపై తాను నిలబడ గల్గటం అంతే ముఖ్యమని ఎంచి అంకితం చేశాడు. అందువల్లనే తన మార్గదర్శకమైన మేధస్సును, జల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యటానికి, సాంకేతిక మరియు శాస్త్రీయ విద్యాలను వృద్ధి చెయ్యటానికి, దేశంలోని యువకులకు ఉన్నత విద్యా సౌకర్యములు కల్పించటానికి మరియు భారతదేశానికి కావలసిన ఆధునిక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పటానికి వినియోగించాడు. ఆయన జన్మించిన 132 సంవత్సరాల తరువాత ఇప్పుడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఒక జాతి ఆయనకు జోహారు లర్పిస్తున్నది.*

* ఒక రంగుల చిత్రము—కట్టు కథ కంటే ఎక్కువ ఉత్తేజకరమైనది—ఈ మన కార్య సాధనను గురించి విడుదల చెయ్యబడుతున్నది.

టాటా స్టీల్

నేడు ఆయన స్మారక దినం.
జె.ఎన్. టాటా యొక్క
జన్మదిన వర్ధంతి

TN-2349 T

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietor of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.